
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 13, ఏప్రిల్ 2025 16 పేజీలు



2వ పేజీలో..

# విద్యతో ఏదైనా సాధించొచ్చు : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించినట్లైతే ఎంతటి అసాధ్యానైనా సుసాధ్యం చేసి సాధించవచ్చని తెలంగాణ



# ఇక ఆన్‌లైన్ తరగతులు

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సువర్ణ అవకాశం

ద్వితీయ భాష సంస్కృతం ప్రవేశ పెట్టేందుకు నిర్ణయం

తెలుగు పై పట్టు కోల్పోనున్న విద్యార్థులు

వ్యతిరేకిస్తున్న సంఘాల నేతలు

## వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు

వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్రంలో 100 కళాశాలలో ప్రారంభించనున్నారు. బోధనలో నాణ్యత పెంచే లక్ష్యంగా ఆన్లైన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఎక్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కళాశాలలో ఈ తరగతులు ప్రారంభిస్తారు.



2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసేందుకు అనేక రకాల చర్యలు తీసుకుంటుంది. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలుపై దృష్టి సారించింది. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్ ఉచిత కోచింగ్ కూడా ఇస్తున్నారు. పలు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. దాతల సహకారంతో హాస్టల్ సౌకర్యం కల్పించడంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ఉచితంగా పుస్తకాలను అందజేస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. కంప్యూటర్ పై అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలలో సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థుల సంఖ్య మెరుగుకు ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారు. విద్యార్థుల ఆసక్తికి తగిన విధంగా వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము, ఇంటర్ బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆన్లైన్ తరగతులను నిర్వహించేందుకు నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి(202526) ఆన్లైన్ తరగతులు ఎక్స్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్నారు.




# తహసీల్దార్ల భర్తీ.. ఎప్పుడో!

సామాన్య ప్రజలకు తప్పని రెవెన్యూ సమస్యల తిప్పలు

పట్టించుకోని అధికారగణం




2 లో..

భువనగిరి, ప్రభాతవార్త :

జిల్లాల పునర్విభజన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాలో రెవెన్యూ శాఖలో సిబ్బంది ఖాళీల సమస్యలు వేటాడుతూ వస్తూనే ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని భువనగిరి డివిజన్ జిల్లా కేంద్రంగా 9 ఏళ్ల క్రితం ఏర్పడింది .గతంలో భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రాల పరిధిలో 15 మండలాలు ఉండగా కొత్తగా మరో రెండు మండలాలు ఏర్పడ్డాయి .అందులో అడ్డగుడూరు, మోట కొండూరు మండలాలు నూతనంగా

# అనుమానాస్పద స్థితిలో తల్లి, కూతురు మృతి



2 లో..



## అపస్మారక స్థితిలో పెద్దకుమార్తె

మిర్యాలగూడ,ఏప్రిల్ 12, ( ప్రభాతవార్త)

అనుమానస్పద స్థితిలో లో తల్లి, చిన్న కూతురు మృతి చెందగా, పెద్ద కుమార్తె మత్తులో అపస్మారక స్థితిలో ఉన్న సంఘటన శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరానికి చెందిన గుర్రం సీతారాం రెడ్డి, రాజేశ్వరి(రాజీ)లు దంపతులు. సీతారాం రెడ్డి ఆగ్రో

2 లో..



# తండ్రి ప్రాణాలు తీసిన కూతురి ప్రేమ వివాహం

చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కూతురు కులాంతర వివాహం చేసుకోవడంతో మనస్థాపం చెందిన తండ్రి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన చిట్యాల పట్టణలో జరిగింది.

## ఇక ఆన్‌లైన్ తరగతులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందుగా హైదరాబాదులోని నాంపల్లి ఒకేషనల్ చంచల్ గూడా జూనియర్ కళాశాలలో కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు మొదటిసారిగా ఆన్లైన్ తరగతులు ప్రారంభించారు. కాలేజీల్లో లెక్చరర్ల కొరత ఉంది. ఆన్లైన్ తరగతులతో లెక్చరర్ల కొరతను అధిగమించవచ్చు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో విద్యాబోధన నిర్వహిస్తారు. రాష్ట్రంలో 423 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ముందుగా 100 కాలేజీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆన్లైన్ విద్యాబోధన ప్రారంభించి ఆ తర్వాత దశలవారీగా మిగిలిన కాలేజీల్లో ప్రారంభిస్తారు. ఆన్లైన్ తరగతులను లెక్చరర్లు, విద్యార్థులు స్వాగతిస్తున్నారు. ఆఫ్లైన్ ఆన్లైన్ తమకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ద్వితీయ భాషగా సంస్కృతము ప్రవేశపెట్టినందుకు ఇంటర్ విద్యాశాఖ నిర్ణయించింది. ప్రస్తుతము రాష్ట్రంలో ద్వితీయ భాషగా తెలుగు హిందీ ఉర్దూ ఫ్రెంచ్ అరబిక్ భాషలు ఉన్నాయి. వీటితోపాటు కొత్తగా సంస్కృతము ప్రవేశపెట్టనున్నారు. భారత రాజ్యాంగము 22 భాషలను గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భాషలకు ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో మార్కులు ఎక్కువగా వస్తాయని సంస్కృతాన్ని పెంచుకునేలా విద్యార్థుల్ని కళాశాలల యాజమాన్యం ప్రోత్సహిస్తుంది. దీంతో ఆయా కాలేజీల్లో తెలుగు సబ్జెక్టు పెద్దగా ఎవరు ఎంచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో వివిధ కోణాల నుంచి ఆలోచించిన ఇంటర్ విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు. ఇప్పటికే ఆయా కళాశాలల ప్రధానాచార్యులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంతమంది విద్యార్థులు సంస్కృతం సబ్జెక్టు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారో పూర్తిస్థాయి వివరాలను తెలియజేయాలని ఆదేశించడంతో ప్రధాన ఆచార్యులు అదే పనిలో నిమగ్నమయ్యారు. అన్ని కాలేజీల్లో సంస్కృతం ప్రవేశపెడతారా కొన్ని కళాశాలలకే పరిమితం చేస్తారా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. సంస్కృతాన్ని అన్ని కాలేజీల్లో ప్రవేశపెడితే తెలుగు సబ్జెక్టు అడ్రస్ లేకుండా పోవడం ఖాయం. మాతృభాషను మర్చిపోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వము జూనియర్ కాలేజీల్లో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించగా అధ్యాపకుల సంఘాలన్నీ వ్యతిరేకించాయి. నిరసనలు తెలిపారు. విద్యార్థి సంఘాలు కూడా ఉద్యమించాయి. దీంతో గత ప్రభుత్వము నిలిపివేసింది. అధ్యాపకుల సంఘాలతో చర్చించకుండా కార్పొరేట్ కళాశాలల మాదిరిగానే సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించుటము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు అధ్యాపకుల సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి కూడా విన్నవించినట్లు సమాచారం. త్వరలో ద్వితీయ భాషగా మృతాన్ని ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేసేందుకు అధ్యాపక సంఘాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. మాతృభాషను పరిరక్షి ంచుకోవాల్సిన బాధ్యత తెలుగు రాష్ట్రాల అధ్యాపకులు, మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు, విద్యార్థులపై ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే తెలుగు భాష కనుమరుగు కాకుండా ఉండేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టకుండా చూసేందుకు వారంతా కార్యాచరణ రూపొందిస్తున్నారు.



## విద్యతో ఏదైనా సాధించొచ్చు : గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

**(మొదటి పేజీ తరువాయి..)**



రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని అశోకా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీజీడీఎం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఎ.హైందవి(2022), ఎస్.శివానీ(2023), పి.హైమావతి(2024), రికితా నితిన్కులకర్ణి(2024)లు ఎఐడిఎస్ విభాగాల్లో బంగారు పథకాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. లీడర్ అనే పదంతో అభ్యాసం, నీతి, అనుకూలత, దృఢ సంకల్పం, సహానుభూతి, బాధ్యత అనే బావజాలంతో సుందర్ పిచ్చై, ఇంద్రానూయి, నారాయణమూర్తి లాంటి నాయకులను ఈ సందర్భంగా ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల కృషి, గురువుల మద్దతు, కుటుంబ సభ్యుల ప్రేమతో కలిసి సాధించిన విజయమని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అశోక్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ల భర్తీ ఎప్పుడో...!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏర్పడ్డాయి .కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత మండలాల సంఖ్య పని భారం ఏ మాత్రం తగ్గలేదు. ఇదిలా ఉండగా ప్రోటోకాల్, పలు పథకాలఅమలు,నిరంతరంకోర్టులకు హాజరు వంటి అంశాలతో రెవెన్యూశాఖఉక్కిరిబిక్కిరవుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం భువనగిరి, యాదగిరిగుట్ట ,గుండాల, మండలాల తహశీల్దార్ సెలవు పై వెళ్లడంతో ఇంచార్జ్ తహసిల్దార్లతో కొనసాగుతున్నాయి. అదే పోచంపల్లి, మోత్కూర్ మండలాల్లోని తహశీల్దార్ లు పదవి విరమణ పొందడంతో గత కొంతకాలంగా డిప్యూటీ తహశీల్దార్లతోనే ఇక్కడి తహసిల్దార్ కార్యాలయం కొనసాగుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం అధికారికంగా రెండు ఖాళీలే ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వచ్చేయాదగిరిగుట్ట ,భువనగిరి ,భూదాన్ పోచంపల్లి,బీబీనగర్ మండలాల్లో తహశీల్దార్ లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. జిల్లాలో ఖాళీ అయిన తహసీల్దార్ పోస్టులు భర్తికి నోచుకోకపోవడమే కాకుండా కొంతమంది తహసిల్దార్లు దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో ఇంచార్జిలతోనే కార్యాలయాలు కొనసాగుతున్నాయి.తహశీల్దార్ల కొరత తో ఇంచార్జి అధికారులతో రెవెన్యూ కార్యాలయా ల సేవలను నెట్టుకు రావలసిన పరిస్థితి యాదాద్రి జిల్లాలో నెలకొన్నది. జిల్లాలో రెండు, మూడు మండలాల తహశీల్దార్లపై ఫిర్యాదులున్నా... సమర్థులైన అధికారులు లేకపోవడంతో ఆచితూచి ఉన్నతాధికారులు అడుగు లేస్తున్నారు. జిల్లా లో ప్రధానంగా మోత్కూరు, పోచంపల్లి, రెవిన్యూ కార్యాలయాల్లో తహశీల్దార్ ల పోస్టులు నెల‌ల తరబడి నుంచి ఖాళీగానే ఉండడంతో సమీప ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. . కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత మండలాల సంఖ్య పెరిగిన పని భారం ఏ మాత్రం తగ్గలేదు.పూర్తిస్థాయి తహశీల్దార్లు లేకపోవడంతో ఉన్నవారిపైనే పని భారం పడుతోంది. ఇదిలావుండగా జిల్లాలో ఇద్దరు, ముగ్గురు తహశీల్దార్లపై పలు రకాల ఫిర్యాదులున్నాయి. వీరి పనితీరుపై జిల్లా యంత్రాంగం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. జిల్లాలో నిత్యం రెండు ,మూడు మండలాల్లో భూ వివాదాలపై నిత్యం పత్రికల్లో కథనాలు వస్తూనే ఉన్నాయి .మరో తహశీల్దార్ ఇటీవల భూ అక్రమల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సెలవు పై వెళ్లడంతో సదరు తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక నిత్యం స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ,ఆర్డీవోల చుట్టూ తిరుగుతున్న పరిస్థితులు అనేకం ఉన్నాయి. ఇక్కడ పని చేసే తాసిల్దార్ సెలవు పై వెళ్లడంతో ఉన్న సిబ్బంది మధ్య సమన్వయ లోపించడంతో నిత్యం సిగపట్లు పడుతున్న సంఘటన సైతం లేకపోలేదు. ఇక్కడి కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ఏకంగా జిల్లా ఉన్నతాధికారులకు దగ్గరుండి దరఖాస్తులు రాయించి ఫిర్యాదులు చేయిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి . ఇదే తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఒక రెవిన్యూ ఉద్యోగి ఇటీవల చనిపోయిన వారిని బతికినట్లు రికార్డుల సృష్టించి దర్జాగా పట్టా మార్పిడికి తహసీల్దార్ నే బురిడీ కొట్టించిన సంఘటన జిల్లా అధికార యంత్రాంగాన్నే కుదిపేసిన సదరు ఉద్యోగిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వెనక వేసుకొని వస్తున్న తీరు పట్ల ఆ శాఖ ఉన్నతాధికారుల పనితీరు పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు . ఇటీవల బీబీనగర్ మండలంలో వెంచర్లు చేసిన భూములనే తిరిగి పట్టా భూములుగా మార్పిడి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసేందుకు నివేదికలు పంపించారన్న ఆరోపణలు ఎదుర్కొంటూ తహశీల్దార్ సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. ఈ మండలంలో సైతం ఇంచార్జి అధికారితోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొన్నది .కాగా నిత్యం సమస్యల లోగిల్ల నడుమ కొట్టుమిట్టాడుతున్న జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల తహశీల్దార్ కార్యాలయంలో నెలకొన్న వివాదాలకు చెక్ పెట్టే నాధుడే కరువయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్కడ డీటీపై పని భారం పడుతుంది. ఇక్కడి కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని బదిలీ చేసి కొత్తవారిని నియమించాలంటే సమర్థులైన తహశీల్దార్ల కొరత ఉండడంతో అధికార యంత్రాంగం ఆచితూచి అడుగులేస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 తహసీల్దార్ కార్యాలయాలు ఉండగా కొన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ఒకే ఒక్క ఆర్ఐ ఉండగా ప్రతి ఫైలు పై గిర్ద వార్ సంతకం చేయాల్సి వస్తుండడంతో రోజురోజుకు భూ సమస్యల పేరుకుపోతున్నాయే తప్ప పరిష్కార మార్గానికి నోచుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భూమి వివాదాలకు తెర లేపడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

## తండ్రి ప్రాణాలు తీసిన కూతురి ప్రేమ వివాహం


**(మొదటి పేజీ తరువాయి..)**


చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన రేమిడాల గట్టయ్య కూతురు (18) గత నెల 8న తాను ప్రేమించిన చిట్యాలకు చెందిన యువకుడితో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది.ప్రాణభయం ఉందని, తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు. దాంతో తండ్రి గట్టయ్య తీవ్ర మనస్తాపానికి గురై తన కూతుర్ని కనీసం ఒక్కసారి ఫోన్లో నైనా మాట్లాడించాల్సిందిగా చిట్యాల ఎస్ఐను కోరడంతో తన కూతురు మాట్లాడడానికి ఇష్టపడడం లేదని ఎస్సై తండ్రితో చెప్పాడు. దీంతో మనోవేదనకు గురైన గట్టయ్య ఈ నెల 10న పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు గట్టయ్య ను హైదరాబాద్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి ఈ నెల 10న మృతి చెందాడు. పోలీసులు గట్టయ్య కూతురికి తన తండ్రి చనిపోయాడనే విషయం ఫోన్ ద్వారా తెలిపినప్పటికీ తనకు ఎవరూ లేరని తాను అక్కడికి రాను అని తెల్పి చెప్పడంతో శనివారం మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు చిట్యాల పోలీస్ స్టేషన్కు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం మూలంగానే గట్టయ్య మృతి చెందాడని తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో నార్కెట్పల్లి సీఐ నాగరాజు వారికి నచ్చజెప్పి పంపించాడు.

## అనుమానాస్పద స్థితిలో తల్లి, కూతురు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

కెమికల్ జిల్లా సేల్స్ మేనేజర్గా పనిచేస్తు కొంతకాలంగా మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్ లో నివాసం ఉంటున్నారు. రెండు రోజులుగా భర్త సీతారాం రెడ్డి ఊరికి వెళ్ళి శనివారం సాయంత్రం వచ్చాడు. ఇంట్లో కి వెళ్లే సరికి భార్య రాజేశ్వరి (37) ఒక గదిలో ఉరివేసుకొని మృతి చెంది ఉండగా, ఆమె చేతి మణికట్టు కోసి ఉన్నట్లు గుర్తించారు. మరొకదిలో చిన్న కుమార్తె వేదశ్రీ (13) గొంతు కోసిన గాయాలతో చనిపోయి ఉంది. మరో గదిలో 9వ తరగతి చదువుతున్న పెద్ద కుమార్తె మధు శ్రీ మత్తులో అపస్మారక స్థితిలో పడి ఉంది. గమనించిన సీతారాం రెడ్డి వెంటనే పోలీసులకు సమాచారం అందించగా మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిపై దర్యాప్తు





చేస్తున్నారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. తల్లీ ఇద్దరు కూతుళ్ళకు నిద్ర మాత్రలు ఇచ్చి దారుణానికి పాల్పడిన ట్లు అనుమానం వ్యక్తం అవుతుండగా, పోలీసులు చికిత్స నిమిత్తం బాలిక ను ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

# లారీ ఢీ కొని ధాన్యం ట్రాక్టర్ బోల్తా

## మిర్యాలగూడ కోదాడ రహదారిపై భారీగా స్తంభించిన ట్రాఫిక్



**నేరేడుచర్ల, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:** లారీ ఢీ కొని ధాన్యం ట్రాక్టర్ బోల్తా పడడంతో ధాన్యం మొత్తం రోడ్డుపై పడి భారీగా ట్రాఫిక్ స్తంభించిన సంఘటన నేరేడు చర్ల మండలం చిల్లేపల్లి చెక్ పోస్ట్ వద్ద శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దాచారం గ్రామానికి చెందిన రైతు పేరమల్ల సతీష్ ట్రాక్టర్ లో ధాన్యం పోసుకొని చిల్లేపల్లి వద్ద మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదాల పైకి వస్తున్న సమయం లో మిర్యాల గూడ వైపు నుంచి వస్తున్న టిప్పర్ లారీ ధాన్యం ట్రాక్టర్ ను ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ తొట్టి బోల్తా పడిధాన్యం మొత్తం రోడ్డుపైన పడిపోవడంతో వాహనాలు భారీగా నిల్చిపోయి ట్రాఫిక్ స్తంభించి పోయింది, కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గుర య్యారు, ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా జరుగుతుండడంతో నేరేడుచర్ల గరిడేపల్లి పాలకీడు తదితర మండలాల నుండి రైతులు ధాన్యం విక్రయించ డానికి మిర్యాలగూడ మిల్లుల వద్దకు ట్రాక్టర్ పై నుండి ధాన్యం తీసుకు వస్తుండగా తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, వాహన చోదకులు అప్రమత్తంగా వెళ్లి ప్రమాదాలు జరగకుండా వాహనాలను నడపాలని స్థానికులు కోరుతున్నారు, ఈ విషయాన్ని తెలుసుకున్న నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని స్పందించిన ట్రాఫిక్ ను తొలగించారు

# మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:*



తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపన కోరకు ప్రభుత్వం పై పోరాటనికై ప్రజుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 14న అదిలా బాద్ జిల్లాలో 1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్రని పదివేల కార్ల తో విజయవంతం చేయాలి అని ధర్మ సమాజ్ పార్టీ అనుమల మండల అధ్యక్షులు మామిడి రవి శనివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో అండ్ ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ 90!! బలగం మనం ఉన్నాము కాబటీ డాక్టర్బి.ఆర్ అంబే ద్కర్ జయంతి రోజు న అదిలాబాద్ నుండి రథయాత్ర మూడు సంవత్సరాల మూడు నెల పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలను చుడుతూ హైదరాబాద్ చేరుకుంటుంది అని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు జరుగుతున్న అన్యా యాన్ని భర్తీ చేయడానికి ఈ కార్య క్రమాన్ని చేపట్టమన్నారు. రథయాత్ర తో పాటు గ్రామంలో గడప గడపకు పదివేల కిలోమీటర్ల పాదయాత్ర కూడా నిర్వహిస్తు గ్రామాలలో ఉన్న సమస్య లను నేరుగా తెలుసుకుంటామని అన్నారు. 90!! శాతం ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ప్రతి ఒక్కరికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వాహనాలను గుర్తించడానికి రేడియం స్టిక్కర్స్ ఉపయోగించాలి: ఎస్సై

*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 12:*



రాత్రి వేళల్లో వాహనాలను ప్రయాణికులు గుర్తించే విధంగా అన్ని వాహనాలకు వెనుక వైపు, ముందు భాగం రేడియం స్టిక్కర్స్ అతికించాలని దీంతో గుర్తింపు సాధ్యమవుతుందని హాలియా ఎస్.ఐ సతీష్ రెడ్డి అన్నారు. శనివారం వజ్ర తేజ రైస్ మిల్లు వద్ద ట్రాక్టర్లు నడుపుతున్న డ్రైవర్లకు రేడియం స్టిక్కర్ల ఉపయోగాన్ని తెలియజేసి ఇటీవలే బైకుదారులు వాహనాలను గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరూ రేడియం స్టిక్కర్స్ ఉపయోగించాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, ట్రాక్టర్ వాహనదారులు తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:*

నేడు ఆదివారం ఉదయం 7.30 గంటల నుంచి 11:30 గంటల వరకు రాముడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని హాలియా విద్యుత్ ఏఈ ధన్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాముడు సబ్ స్టేషన్ నుండి వచ్చే 11 కెవి తిమ్మాపురం అగ్రికల్చర్ ఫీడర్ లైన్ కి తగులుతున్న చెట్ల కొమ్మలను కొట్టేందుకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఫీడర్ పరిధిలోని గ్రామ ప్రజలు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

# నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్,పాలకవర్గం ప్రమాణ స్వీకారం

*గట్టుప్పల్,12ఏప్రిల్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి సహకారంతో చండూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్,పాలక వర్గ ప్రమాణ స్వీకారం చండూరు మార్కెట్ యార్డులో జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామనీ జగన్నాథం తెలిపారు.గట్టుప్పల్ మండలవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-*

ఉపాధి హామీలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు గత కొన్ని రోజుల నుండి కూలి డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం వహిస్తుందని వెంటనే కూలీల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో గ్రామంలో పనిచేస్తున్న కూలీల పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో వారి సమస్యలను ఇబ్బందులను అడిగి తెలుసుకున్న రు మాట్లాడుతూ రోజు ఉపాధి హామీ పనిలో చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు ఎంత డబ్బులు వస్తున్నాయని తెలవడం లేదని కనీసం వారికి వారానికి ఒకసారి వారికి సంబంధించిన రసీదులను కూడా కూలీలకు అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వారానికి ఒకసారి కూలీలకు సంబంధించిన వేతనం వివరాలను వారికి వివరాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారుకూలీలు ఎండాకాలంలో సమ్మర్ అలవెన్స్ కు నోచుకోవడం లేదని ఇతర సౌకర్యాలను ఏమి ప్రభుత్వం చూపకుండ కూలీల పట్ల నిరక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఈ విధానం మానుకోవాలని పని చేసిన 15 రోజుల్లో డబ్బులు ఇవ్వాల్సి ఉండగా డబ్బులు ఇవ్వని పరిస్థితి ఉందని వెంటనే కూలీల పొట్ట కొట్టే విధానాన్ని మార్చుకొని చేసిన పనులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎండాకాలంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని ,మంచినీళ్లు ఏర్పాటు చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, గడ్డపార సానపెట్టే చార్జీలు చెల్లించాలని, పని ప్రదేశంలో టెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, కూలి రేట్లు 600 కు పెంచాలని, పని దినాలను కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించాలని గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో పని చేస్తున్న కూలీలకు ట్రాన్స్పోర్ట్ చార్జీలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కనీస వేతనం ఉపాధి కూలీలకు 600 రూపాయలను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒకవైపు కొలతల పేరుతో కూలీలతో పని చేయించుకుంటూ కనీసం 150 రూపాయల దాటే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 600 రూపాయలను ప్రతికూలికి చెల్లించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు వీరితోపాటు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మండల కమిటీ సభ్యులు కోట అశోక్ సిపిఎం నాయకులు కోట రమేష్ ,చుక్క రజినీకాంత్ ,బూరుగు నరసింహ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*కట్టంగూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



మన స్థాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలం లోని ఎరసానిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి కట్టంగూర్ ఎస్సై ఎం.రవీందర్ వెల్లడించిన వివరాల ప్రకారం ఎరసాని గూడెం గ్రామానికి చెందిన యాపాల సంపత్ కుమార్ రెడ్డి(24) ఎంసీఏ వరకు విద్యను అభ్యసించాడు. చదివిన చదువుకు ఉద్యోగం రాకపోవడంతో పాటు అమెరికాకు వెళ్లేందుకు కూడా తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యాడు. దీంతో మనస్థాపానికి గురయ్యాడు. మృతుడి తన తండ్రి మరణించడంతో తల్లితో కలిసి నార్కట్పల్లిలో నివాసం ఉంటున్నాడు. తన తల్లికి తాను నల్గొండకు వెళ్ళొస్తానని ఈ నెల 11న బయలుదేరి వెళ్ళాడు. కానీ సంపత్ కుమార్ రెడ్డి నల్లగొండకు వెళ్ళకుండా తన సొంత ఊరైన ఎరసానిగూడెంనకు వెళ్లి తన ఇంట్లో శనివారం రోజున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు మృతిని సోదరుడు యాపాల వెంకటరమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై వివరించారు.

# వైభవంగా తిరుకల్యాణోత్సవం

*హుజూర్నగర్ రూరల్, ,ప్రభాతవార్త:*







మండలంలోని బూరుగడ్డ లోని శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఐదవరోజు శనివారం విశేషంగా కొనసాగాయి. కార్యక్రమాలలో భాగంగా ప్రభాతవేళ స్వయంభువులను సుప్రభాతంతో మేల్కొలిపిన అర్చకులు నిజాభిషేకం,నిత్యార్చనలు నిర్వహించారు. కళ్యాణోత్స వంలో భాగంగా ధ్వజారోహణ, యజ్ఞశాల ప్రవేశము,అగ్ని ప్రతిష్ఠ, గరుడహోమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణం జరిపారు. ఆంజనేయస్వామి కి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామిదర్శనం కల్పించారు. సాయంత్రం భేరీపూజ కార్యక్రమం, దేవతాహ్వానము, నిత్యహోమం, పూర్ణాహుతి, బలిహరణం నిర్వహించారు. అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవ నిర్వహించారు. రాత్రి10గంటలకు శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణి, సత్యభామ సమేతముగా గోదాదేవి పల్లకి సేవతో ఎదుర్కోళ్ళు కార్యక్రమం రంజింపచేశారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేసి కల్యాణతంతు జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు,గంధం అంజయ్య,తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు,కోలా కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంత రావు, మేరిగ కవిత,ఈవోఎంపీ లక్ష్మణరావు,ముడుంబై పవన్ కుమారా చార్యులు, ముడుంబై వెంకటరామానుజాచార్యులు,సప్తగిరి ఆచార్యులు, ముడుంబై శ్రీనివాసచార్యులు.ముడుంబై అనంతచార్యులు. ముడుంబై మోహనా చార్యులు. ముడుంబై లక్ష్మీనాధాచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,ముడుంబై రంగా చార్యులు, పరావస్తు శ్రీనివాసాచార్యులు , భక్తులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి: ఎమ్మెల్యే పద్మావతి

*మునగాల ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతంలోని పేద మధ్యతరగతి వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జనాభా పెరుగుదలకు అనుగుణంగా వ్యాపిస్తున్న వివిధ రకాల వ్యాధుల నిర్మూలించేందుకు వైద్య సదుపాయాలు అందించేందుకు అనుగుణంగా ఈ నూతన భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా వైద్యశాల నందు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకుని తమ యొక్క వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు, వైద్యశాల నందు కావలసిన మోలిక వసతులు ఏర్పాటుకు చేస్తానని, ప్రస్తుత



పరిస్థితుల్లో క్యాన్సర్ ప్రమాదకారిగా తయారైందని అన్నారు. ప్రతి ఒక్కరు క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా మహిళల్లో గర్భకోశ క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. జాతీయ రహదారి వెంటఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ వైద్యశాల నందు భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ట్రామా



కేర్ సెంటర్ ఏర్పాటుకు సైతం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్లు రవీందర్, పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, బిందు, ఉప్పుల .జానకి రెడ్డి రజిత, వేనేపల్లి .వీరబాబు, కే.సామెల్, కాసర్ల శ్రీను కల్పన, కార్యదర్శి చంద్రశేఖర్ వైద్యశాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.




## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

*నడిగూడెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అత్త ఏపూరి చిట్టెమ్మ మృతి చెందడం పట్ల కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి సంతాపం ప్రకటించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ఆమె సేవలు పార్టీ ఎప్పటికీ మర్చిపోదు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్షీ మ్నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్ పందిరి వెంకటరెడ్డి రాజేష్ మహేందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## భారీగా దరఖాస్తులు

*నడిగూడెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టగా దరఖాస్తులు భారీగా వస్తున్నాయి. రాయితీపై రుణాలు ఇస్తుండడంతో యువకులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 14 వరకు దరఖాస్తులు చేసుకునే గడువు ఉంది. 4 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు రాయితీ కల్పిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈ బీసీ వర్గాల వారు భారీ సంఖ్యలో దరఖాస్తులు చేస్తున్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్ దరఖాస్తుల స్వీకరణకు అవకాశం ఉండటంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. ఈనెల 10వ తేదీ వరకు జిల్లాలో 13,676 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా బీసీ కార్పొరేషన్కు 6,989 దరఖాస్తులు వచ్చాయి. 50,000 రూపాయలు రుణం పొందేందుకు 100!! సబ్సిడీ ఇవ్వనున్నారు. 50 నుంచి లక్ష రూపాయల వరకు 90!! సబ్సిడీ ఇస్తారు. లక్ష నుండి రెండు లక్షల వరకు 80!! సబ్సిడీ 2 లక్షల నుండి నాలుగు లక్షల వరకు 70!! సబ్సిడీ ఇవ్వనున్నారు. దీంతో యువతీ యువకులు దరఖాస్తులు చేసుకునేందుకు బారులు తీరుతున్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ముఖ్యంగా ఆదాయ సర్టిఫికెట్ అవసరం. అంతేకాకుండా పాన్ కార్డు ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ బ్యాంకు ఖాతా విద్యా అర్హతలు శిక్షణ సర్టిఫికెట్ రేషన్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది. రేషన్ కార్డులు లేని వారు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు మీసేవ కేంద్రాలతో పాటు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ బారులు తీరుతున్నారు. ఈనెల 14 దరఖాస్తులకు తుది గడువు కావడంతో భారీ ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## ఘనంగా హనుమాన్ జయంతి

*నడిగూడెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*

మండలంలో శనివారము హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నడిగూడెం, బృందావనపురం, కరివిరాల, చాకిరాల, శ్రీరంగాపురం, రామాపురం, రత్నవరం తదితర గ్రామాలలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో అభిషేకాలు ఆకు పూజ తదితర కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమజ్జయంతి ప్రాధాన్యతను తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## కూలీల వేతనాలు పెంపు

*నడిగూడెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వము వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. 202526 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రోజుకు 307 రూపాయలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల ఒకటి నుంచి పెరిగిన వేతనాలు అమలులోకి వస్తాయని అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అర్హత కలిగిన వారందరికీ జాబ్ కార్డులు అందజేస్తున్నారు. కూలీలకు కనీస వేతనము 300 రూపాయల నుంచి 307 రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 3.29 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది. ఉపాధి హామీ పథకంలో 266రకాల పనులు ఉన్నాయి. నిర్దేశించిన కొలతల ప్రకారము కూలీలు పనిచేస్తే పెంచిన వేతనము పొందవచ్చు. సంవత్సరంలో వంద రోజులు పని చేస్తే ఒక్కొక్క కూలి 30 వేలకు పైగా రూపాయలను సంపాదించవచ్చు. ఉపాధి పనులను కూలీలు వినియోగించుకునేలా అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*మునగాల ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



హనుమాన్ జయంతి వేడుకను పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలో రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తమలపాకుల అభిషేకం కార్యక్రమం చేపట్టారు. హనుమాన్ జయంతి లో భాగంగా గ్రామస్తులు మాలాధారణ ధరించారు. నిత్యం పూజ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేట. సైదారావు కృష్ణ శేఖర్ అంజయ్య బాలకృష్ణ సీతారాములు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి



*మునగాల ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలందరికీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని శనివారం సందర్శించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో యంత్రాలు వచ్చిన తర్వాత కూలీలకు పనులు దొరక వలసలు పోతున్నారని అన్నారు. వలసల నివారణ కోసం వేసవిలో యుద్ధ ప్రాతిపదికన ఉపాధి హామీ పనులు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో వంద రోజులు కాకుండా సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలని అన్నారు. రోజు కు 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన అంశాలు నేటికీ అమలు జరగట్లేదని చట్టంలో ఉన్న అంశాలన్నీ అమలుకు ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు, పని ప్రదేశంలో టెంటు మంచినీటి సౌకర్యం పారలు గడ్డపారలు అందజేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగా జానయ్య, అరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, వెంకటయ్య, ఉపాధి మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

*మునగాల ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం గడువును పెంచాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఈ బిసి నిరుద్యోగులు ఉపాధి కోసం దరఖాస్తుచేసుకుంటున్నానరని అన్నారు. వరసగా సెలవులు కారణంగా దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్ సర్వర్లు పనిచేయకపోవడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి గడువు పెంచాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది పేదవారు ఉన్నారని వారందరికీ లక్ష రూపాయలు ప్రభుత్వం రుణం మంజూరు చేయాలని ప్రభుత్వాలు ఏర్పడిన నాటి నుంచి పేదవారికి ఉపాధి రుణాలు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు

## రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి

*కోదాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :*

వరంగల్ లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిచనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగసభ ను విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్.కె నయీమ్, పార్టీ సీనియర్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు లు పిలుపునిచ్చారు. పట్టణంలోశనివారం జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూపట్టణంలోనీ 35 వార్డుల నుండి ఈ బహిరంగసభకు హాజరు కావాలనీ పిలుపునిచ్చారు. ఈ బహిరంగసభలో పాల్గొనడానికి కొందరు ఔత్సాహికులైన పార్టీ యువకులు ఈనెల 24వ తేదీ నుండి పాదయాత్ర చేసుకుంటూ సభా ప్రాంగణానికి చేరుకోవడానికి సిద్దం అయ్యారని, అందుకోసం పార్టీ యూత్ అధ్యక్షుడు ఎం.డీ.ఇమ్రాన్ ఖాన్, కూచిపూడి మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో పాదయాత్ర ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. బహిరంగసభ కు పట్టణం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా వెళ్ళడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్, అలవాల వెంకట్, మేదర లలిత, కందుల చంద్రశేఖర్, చింతల నాగేశ్వరరావు, సంపెట ఉపేందర్ గౌడ్, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, షేక్ అబ్బు బకర్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, బత్తుల ఉపేందర్,



చీమ శ్రీనివాసరావు, కనగాల శ్రీధర్, కోదాటి కృష్ణయ్య, షేక్ అబ్దుల్ అలీమ్, షేక్ నిస్సార్, జానీ, ఎం.డీ.షాకీర్, బొర్రా వంశీ, వేముల వీరబాబు, సోమగాని బాలకృష్ణ గౌడ్, మాదాల ఉపేందర్ యాదవ్, గొర్రె రాజేష్, కలకొండ వెంకటనారాయణ, లాజర్, సతీష్, గొర్రెముచ్చు రవి, పంది లక్ష్మయ్య, కందుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

*బీబీనగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*



మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు అనంతరం జరిగిన హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించి యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, బోయపల్లి నరసింహ్మా రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి బద్దం వాసుదేవ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, కుశంగల దశరథ, అంకర్ల అశోక్, కొత్త భూపాల్ రెడ్డి, కసగొని శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్, బింగి శ్రీనివాస్, శివ కోటి వెంకటేష్, కసగోని పరమేష్ గౌడ్, దంతూరి శ్రీనివాస్ గౌడ్, తొర్రి కిషన్, డాక్టర్ చారి, రాగుల నరసింహ్మా గౌడ్, భాషా బోయిన సురేష్, కుశంగల రాములు శోభాయాత్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త




## భీమ్ యాత్ర ను విజయవంతం చెయ్యాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణం లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మహనీయుల జయంతి వేడుకలలో భాగంగా శనివారం ముస్లిం మైనారిటీ సభ్యులు ఎంఏ రహీం ఆధ్వర్యంలో బాబా సహాబ్ అంబేద్కర్ కు పూల మల వేసి నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల 14 న నిర్వహించే బీమ్ యాత్ర ను విజయవంతం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొత్నాక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్,బట్టు రామచంద్రయ,అనురాధ,ఇక్బాల్ చౌదరి,ఎండీ జహంగీర్,షైక్ మీరా, ఎండీ మజర్,ఖాజా అజీమ్ ఉద్దీన్,అక్తర్, అభిద్ అలీ, అమనాత్, సిరాజ్,సలాద్దీన్, ఈరపాక నర్సింహ,ఇక్బాల్, అసద్ తదితరులు పాల్గున్నారు.

# పూర్ణగిరి దేవాలయలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*

భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవాలయంలో వార్షిక బ్రమోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు జ్యోషి పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా ముందుగా గణపతి పూజ, విశ్వక్సేవ పూజ, పుణ్యాహవాచకం, అంకురార్పణ జరిపించి ధ్వజస్తంభ శుద్ధి పూజలు జరిపినట్టు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరుపుతున్నట్లు, సోమవారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షి ణ, స్వామి వారి సుదర్శన హోమం, అనంతరం స్వామి వారి కల్యాణ మహోత్సవం జరగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి,



ఆలయ ప్రధాన దాత మొసలి ఉదయ్ కుమార్ దంపతులు, ఆలయ ధర్మకర్తలు సురపంగ పద్మ నర్సింహ, ఎల్లంల జంగయ్య యాదవ్, బత్తిని సుధాకర్ గౌడ్, పబ్బతి ఉప్పలయ్య, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎల్లంల జంగయ్య యాదవ్, గుడి సేవకులు కొత్తపల్లి నాగయ్య, కంబాలపల్లి రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో ఆగని అసమ్మతి

### మందుల సామెల్ పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు

*మోత్కూర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

అసలైన,నికార్సైన ,కాంగ్రెస్ కార్యకర్తలు మరిచి బిఆర్ఎస్ పార్టీ నాయకులకి తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ సహకరిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం మోత్కూర్ అడ్డగూడూరు మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామర కిరణ్ కుమార్ రెడ్డికి కలిసి ఫిర్యాదు చేశారు. గతి కొద్దిరోజులుగా తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందల సామెల్ పై తిరుగుబాటు జెండా ఎగురవేసి మోత్కూర్ లో అతిపెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి సఫలీకృతమయ్యారు. ఏమాత్రం మెట్టు దిగని మందుల సామెల్ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా తానే కొనసాగుతానని ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఉంటుందని తన మాటే చెల్లుబాటు అవుతుందని సమావేశం ఏర్పాటు చేసి తిరుగుబాటు చేసిన కాంగ్రెస్ నాయకులపై సవాల్ విసిరారు. దీనితో గత కొద్ది రోజులుగా ప్రశాంతంగా ఉన్న వాతావరణం గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. ఎమ్మెల్యే మందుల సామిల్ తనకు అనుకున్న వారి ద్వారానే లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను మొదలుపెట్టారు. ఎమ్మెల్యే పై తిరుగుబాటు చేసిన కాంగ్రెస్ నాయకులను సంప్రదించకుండానే ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ మొదలుపెట్టడంతో అగ్గిల గుగ్గిలమవుతున్న కాంగ్రెస్ నాయకులు ఏకంగా శుక్రవారం మోత్కురు లో సమావేశం ఏర్పాటు చేసుకొని ముఖ్య నాయకులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలవడానికి 40 వాహనాల్లో బయలుదేరారు. ఇందిరమ్మ ఇళ్లలో, రాజీవ్



యువశక్తి పథకంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మాతో ఎమ్మెల్యే కలిసి పని చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వద్ద తమ వాదన వి నిపిం చను న్నట్లు విశ్వ సినియంగా తె లిసింది. ఎంతో 10 సం వత ్సరాలు అధికారం ఉన్న బీఆర్ఎస్ పార్టీతో ఢీకొని తు ంగతుర్తిలో కాంగ్రెస్ ఎవె ్మల్యేని గెలిపించుకొని రాష్ట్రంల ో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకొని సంక్షేమ పథకాలు సంక్షేమ ఫలాలు పొందాలని ఆశపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు అసమ్మెత్తి సగ నాయకులతో బెట్టు దిగని తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ తీరుపై పార్టీ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసమ్మతి కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే మందుల సామిల్ తీరుపై పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందని కార్యకర్తలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఏవి ఏమైనా స్థానిక సంస్థల వరకు రెండు గ్రూపులు కలిసి పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీకి పట్టు లభిస్తుంది. లేదు ఈ రెండు గ్రూపుల పంతాలు ఇలాగే కొనసాగితే ఎమ్మెల్యే మందుల సామేలుకు కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇటు అసమ్మతి కాంగ్రెస్ నాయకుల సెగ గట్టి షాక్ ఇచ్చిన ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇద్దరు పంతాలు ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు తీవ్ర అన్యాయం జరుగుతుందని కార్యకర్తలు ప్రభాతవార్తతో ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి శ్రమించి గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీని కాపాడవలసిన బాధ్యత ఇరువర్గాల పైన ఉందని కార్యకర్తలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ అధిష్టానం స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## మోత్కూర్ కు రెగ్యులర్ తహసిల్దార్ ను నియమించండి

*మోత్కూర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



అతిపెద్ద మండలమైన మోత్కూర్ కు రెగ్యులర్ తహసిల్దార్ లేక ప్రజలు, విద్యార్థులు, రైతులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రెగ్యులర్ తహసిల్దార్ నియమించాలని మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు బయని రాజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలును కోరారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మార్చి 31న రెగ్యులర్ తహసిల్దార్ రాంప్రసాద్ రిటైర్మెంట్ కావడంతో డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారని దీనితో విద్యార్థులకు ఇన్కమ్, క్యాస్ట్, సర్టిఫికెట్లకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలకు ఇందిరమ్మ ఇండ్లకు మరియు రాజీవ్ యువశక్తికి ఆదాయం సర్టిఫికెట్లకు, ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని అయన ఆవేదన వ్యక్తం చేశారు. భూమి స్లాట్లు బుక్ చేసుకున్న ఇతర భూ సమస్యలు ఉన్న వాటిని కూడా రెగ్యులర్ తాసిల్దారు లేక పారదర్శకత లోపిస్తుందని ఆయన గుర్తు చేశారు స్థానిక శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మోత్కూరు మండలానికి రెగ్యులర్ తహసీల్దారు నియమించాలని ఆయన కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం త్రిఫ్ట్ ఫండ్ పెంచడం హర్షణీయం

*మోత్కూర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



చేనేత కార్మికులకు అమలు చేస్తున్న త్రిఫ్ట ఫండను 600 రూపాయల నుండి 800 రూపాయల వరకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘవిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య అన్నారు. శనివారం ఆయన మోత్కూర్ లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు పెంచే దిశగా పద్మశాలీల అభివృద్ధి ఐక్యతే లక్ష ్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులుచిక్క వెంకటేశ్వర్ల రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

*గుండాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

:మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని శ్రీ వేణుగోపాలస్వామి గుడిలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ఆలయంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నాటి వీర హనుమాన్ పంచలోహ విగ్రహాన్ని మండల కేంద్రంలో ప్రతి వాడ వాడ తిప్పి జై హనుమాన్ నినాదాలు చేస్తూ యువత మండల కేంద్రంలో భాజా భజంత్రీలు ,డిజె భజన భక్తి మండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఉప్పుల రమేష్ శర్మ, కొడపర్తి శేఖర్ ,ఆవుల సాయిప్రసాద్, రొయ్యల ఉపేందర్ ,ఎలి కట్టి శేఖర్, పందుగ ఉపేందర్, ఆవుల శివ, అన్నేపర్తి యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## మంత్రి పదవిపై ఉన్న దృష్టి ...
## మునుగోడు అభివృద్ధిపై సారించాలి

...మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



**చండూరు,12ఏప్రిల్,ప్రభాతవార్త:** మునగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న మోజు నియోజకవర్గంపై సారించాలని మునుగోడు బిఆర్ఎస్ ఇన్చార్జ్,మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. శనివారం టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం భారతిచంద్ర గార్డెన్‌లో నిర్వహించారు.ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమెల్యే ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లా డుతూ బిఆర్ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న తరుణంలో ఈ నెల 27న వరంగల్ జిల్లాలో జరిగే రజతోత్సవ సభకు నియోజకవర్గంనుండి కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,ఈ ప్రాంత శాసన సభ్యులు మంత్రి పదవులకోసం ఆరాటపడుతున్నారని,అభివృద్ధిపై అదేస్థాయిలో దృష్టి సారించాలని అన్నారు.నియోజకవర్గంలో ఇటీవల కల్తీ మద్యం ఒకవైపు ,బెల్టు షాపులు ఒకవైపు విచ్చలవిడిగా నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈకల్తీ మద్యంలో ఎమ్మెల్యే వాటా ఎంతో అని వ్యంగంగా విమర్శించారు.కల్తీ మద్యంలో ప్రధాన సూత్రధారులు ఆయన ప్రధాన అనుచరులే ఉంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు దాటుతున్నా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులేనని అన్నారు.అనంతరం చలో వరంగల్ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షత జరిగింది.సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మునగాల నారాయణరావు,గుర్రం వెంకట్‌రెడ్డి,గోనె అనిల్ రావు,ఎత్తపు మధుసూదన్‌రావు, పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్,మాజీ కౌన్సిలర్ అన్నపర్తి శేఖర్,కురుపాటి సుదర్శన్,ఈరిగి గురునాథం,మాదగోని వెంకటేశం, గోన హరినాధరావు,వంగూరి కార్తీక్,పగిళ్ల శేఖర్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో...
## బస్తీ చలో అభియాన్ ...

చండూరు రూరల్,12ఏప్రిల్,ప్రభాతవార్త:



గావ్ చలో...బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం చండూరు మండలంలోగల బోడంగిపర్తి గ్రామంలో బిజెపి శ్రేణులు ప్రజలతో మమేకమై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత నిర్వహించి ,అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని,రేషన్ షాపును స్థానిక పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గత 10రోజులనుండి పిల్లలకు కోడిగుడ్లు సరఫరా చేయడంలేదని సంబందిత అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.వెంటనే సరఫరా చేయాలని కోరారు.ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీతో పేదవారి కుటుంబం ఆనందంతో పెద్దోళ్ల తినే బియ్యం పేదోళ్లు తింటున్నారని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.కరోనా సమయం నుంచి గడచిన 5 సంవత్సరాలుగా కేంద్రం దేశ వ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీ చేయడంవల్ల బడుగు బలహీన, దళిత,గిరిజన మైనార్టీ పేదలు లబ్ధిపొందుతున్నారని అన్నారు.పదేళ్ల మోడీ పాలన, సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రజలకు వివరించారు.శాసన సభ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని,ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని ,తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ అర్హులతో నియోజక వర్గం వ్యాప్తంగా ధరఖాస్తులు స్వీకరిస్తున్నా మన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కట్కూరి రామలింగయ్య, సరికొండ సైదులు,బిజెపి మండల నాయకులు బరిగెల లింగస్వామి,సిరికొండ పెద్ద సైదులు ,గ్రామ బిజెపి నాయకులు వరికుప్పల మహేష్,సాగర్ల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ పరిధిలో జూనియర్
## సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయాలి

...కాసాల జనార్ధన్‌రెడ్డి

**చండూరు,12ఏప్రిల్,ప్రభాతవార్త:** రెవెన్యూ డివిజన్ పరిధిలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయాలని భారతీయ జనతాపార్టీ మునుగోడు నియోజక వర్గ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు కలిగిన చండూరు మున్సిపల్ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ మంజూరు చేయాలని, రెవెన్యూ డివిజన్ అయినందున కోర్టు కూడా అందుబాటులో ఉంటే స్థానిక ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.నాంపల్లి,మర్రిగూడ



మండలాల ప్రజలు సమస్యలపై దేవర కొండకు వెళ్లలేక ఇబ్బందులు పడు తున్నారని, అలాగే మునుగోడు, గట్టుప్పల్, చండూరు మండలాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి వెళ్లలేక న్యాయ స్థానాలకు దూర మవుతున్నారని , అందుకే ఈ ఐదు మండలాల ప్రజలకు రెవెన్యూ డివిజన్ ఉన్నందున కోర్టు కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని బిజెపి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

## హైజాక్ ట్యాంకర్ లో
## మంటలు తప్పిన పెను ప్రమాదం

### సిసి రోడ్డు పనులు చేస్తుండగా చోటు చేసుకున్న సంఘటన
### మంటలు వ్యాప్తి చెందడంతో పరుగులు తీసిన కూలీలు

**అనంతగిరి ఏప్రిల్ 12 ప్రభాత వార్త :** సిసి రోడ్డు పనులు చేస్తుండగా హైజాక్ మిషన్ ట్యాంకర్ లో వైర్లు ఫెయిల్ కావడంతో మంటలు చెలరేగి ట్యాంకర్ నుండి మంటలు చెలరేగాయి.ఈ సంఘటన మండలంలోని పాలవరం గ్రామంలో చోటు చేసుకుంది..అనంతగిరి మండల కేంద్రంలో నుండి చనుపల్లి వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.రహదారి నిర్మాణ పనులలో భాగంగా గ్రామాల ముఖద్వరాల వద్ద కొంతమేర సిసి రోడ్డు లు ను నిర్మిస్తున్నారు.దానిలో భాగంగానే పాలవరం గ్రామముఖ ద్వారం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సిసి రోడ్డు పనులను గత వారం రోజులుగా చేపడుతున్నారు. శనివారం సైతం పనులు చేస్తున్న సమయంలో హైజాక్ ట్యాంకర్ (సిమెంట్ కంకర కలిపే మిషన్) విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మిషన్ లోనే ట్యాంకర్కు అంటుకొని ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లుగా తెలుస్తుంది. దీంతో పనిచేస్తున్న కూలీలు ఒకసారిగా పరుగులు పెట్టారు. పక్కనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండడంతో అప్పటికప్పుడు విద్యార్థులను అక్కడి నుంచి బయటకు తరలించారు. ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించిన రావడం ఆలస్యం కావడంతో గ్రామస్తులు బిందెల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.






## గొర్రెల పెంపకందారుల సంఘం
## బిల్డింగ్ నిర్మాణానికి నిధులు ఇప్పించాలి


...ఎమ్మెల్యేకు వినతి



**గట్టుప్పల్,12ఏప్రిల్,ప్రభాతవార్త:** గట్టుప్పల బీరప్ప గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం బిల్డింగ్ నిర్మాణానికి నిధులు ఇప్పించాలని కోరుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని సంఘం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు.తాము గత 15 సంవత్సరాలుగా గట్టుప్పల్‌లో సంఘాన్ని నిర్వహిస్తున్నామని,సంఘానికి సంబం దించిన సమావేశాలు నిర్వహించుకోవడానికి కావాల్సిన కార్యాలయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఎమ్మెల్యే సహకరించి తమ సంఘంబిల్డింగ్ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కుండె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కుండె వెంకటేష్,ఉపాధ్యక్షులు కుండె సత్తయ్య, డైరెక్టర్లు కాస యాదయ్య,కుండెం మురళి,కుండె లింగస్వామి, బండారు శ్రీశైలం ,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం
## సద్వినియోగం చేసుకోండి...

చింతపల్లి, 12ఏప్రిల్, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని చింతపల్లి తహసీల్దార్ రమాకాంత్ శర్మ అన్నారు.శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను ఆయన తనిఖీ చేసి అధికారులతో మాట్లాడారు. నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ నెల 14వ తేదీవరకు ధరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు.వారివెంట చెట్టిపల్లి ప్రశాంత్,సాయి,తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

గట్టుప్పల్,12ఏప్రిల్,ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం మండలంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకరి శివ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదేవిదంగా హనుమాన్ జయంతి ర్యాలీని నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో హనుమాన్ ఆశిస్సులతో అందరూ ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు మనసుపాట మహేష్,సిద్దగోని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయాల సాధనకు మొదటి అడుగు సత్‌ప్రవర్తన

## డి.ఎస్.పి కె శివరాం రెడ్డి.



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12** యువత సన్మార్గంలో నడుస్తూ త్యాగధనుల ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి. శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మహ నీయుల జయంతి ఉత్సవాల రెండవ రోజు డ్రగ్స్ నివారణ మరియు కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో డా॥మదిలేటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నల్లగొండ డి.ఎస్.పి.కె శివరాం రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు నరసింహారావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ అనేక సామాజిక రుగ్మతలకు వ్యక్తిగత క్రమశిక్షణ లేమి మరియు స్పష్టమైన లక్ష్యాలు లేకపోవడం అన్నారు. బాధ్యతాయుత మైన పౌరులుగా తమ స్వీయ సంరక్షణతో పాటు దేశ సామాజిక రాజకీయ సాంస్కృతిక అంశాలలో ప్రగతిశీల క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు సైబర్ క్రైమ్‌కు,లింగ వివక్షలు హింసకు వ్యతిరేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కాకతీయ విశ్రాంత ఆచార్యులు నర్సింగరావు మాట్లాడుతూ ఉపాధి అవకాశాల వేటలో విద్యార్థులు అధ్యయనం,గమనం వైఖరి,నైపుణ్యాలపై దృష్టి సారించాలని కోరారు.నిరంతర అధ్యయనం, క్రమశిక్షణ, కృతజ్ఞత భావనలు జీవితంలో భాగంగా ముందుకు సాగాలన్నారు.అనంతరం విద్యార్థులకు రంగోలి,క్విజ్,పెయింటింగ్,బాడీ పెయింటింగ్ అంశాలలో పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల చైర్మన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డా శ్రీదేవి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సిహెచ్ సుధారాణి, అరుణ ప్రియ సిఒఈ డా ఉపేందర్‌రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా హరీష్ కుమార్, మారం వెంకటరమణారెడ్డి, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12*



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ.50ని వెంటనే ఉపసంహ రించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున నార్కట్ పల్లి మండలం లోని దాసరిగూడెం గ్రామం లో జరిగిన వ్యవసాయ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 రూపాయల నుండి 905 రూపాయలకు పెరగడం జరిగింది.దీని మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల నుండి పెట్రోల్, డీజిల్.,ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడిందని తెలిజేశారు. ఇప్పటికే అనేక రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినవి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణ మని, విమర్శించారు.అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించా ల్సిన మోదీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. జాతరవారాలుగా వారాలుగా, పనిచేసిన ఉపాధి కూలీలకు వేతనాలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని అలాగే పని చేసే చోట నీరు నీడ గ్రామ పంచాయతీల ద్వారా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపటం లేదని తీవ్ర ఎండలకు అనేక మంది కూలీలు వడదెబ్బకు గురవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దులు మండల కార్యదర్శి దండు నాగరాజు.ఉపాధి కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పరస పద్మ. కార్యదర్శి గుండాల రాములు. గ్రామ నాయకులు గున్న నర్సిరెడ్డి పనస ధనమ్మ మిరియాల రమ్య. అచ్చిన రాములు. దైవ సునీత.నంద్యాల రాణి. నంద్యాల మంజుల. మిరియాల జానమ్మ. కొంపల్లి పద్మ. పనస ధనలక్ష్మి. ఉప్పుల యశోదమ. తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు రామలింగేశ్వరుని మాస కళ్యాణం



క్షేత్రపాలకుని సన్నిధిలో ఆకు పూజ



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరుని సన్నిధిలో శనివారం పౌర్ణమి తిథిని పురస్క రించుకుని స్వామి వారి మహా మండపంలో స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కళ్యాణ క్రతువులను వివరిస్తూ ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామ లింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం సభ్యులు భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో శివ పంచాక్షరి నామ స్మరణల మధ్య స్వామి వారి కళ్యాణంను నిర్వహించారు. శనివారం కలిసి రావడంతో ఆలయ ప్రాంగణంలోని క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామి ఉపాలయంలో ఆకుపూజ నిర్వ హించారు. ప్రతి నెల అమావాస్య రోజులన ప్రత్యేక పూజలు,లక్ష పుష్పార్చన, పౌర్ణమి రోజున మాసకళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వ హిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా అన్నప్రసాద వితరణ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12** పట్టణ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రతి పౌర్ణమి, అమావాస్య రోజులలో ఆలయంలోని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా దాతల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా శనివారం పౌర్ణమి రోజు పురస్క రించుకొని స్వామి వారి సన్నిధిలో స్వామివారి మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని దాతలు గుంటోజు బ్రహ్మచారి ధర్మపత్ని అనసూర్య వారి కుటుంబ సభ్యులు గుంటోజు రమేష్ ధర్మపత్ని సౌజన్యలసహకారంతో ఆలయ ప్రాంగణంలోని భక్తజనశాలలో ఏర్పాటు చేశారు.వారిదాతృత్వం పట్లకృతజ్ఞతలు తెలుపుతూ స్వామి వారి దివ్య ఆశీస్సులు వారికి ఎల్లవేళలాకలగాలని ఆలయ కమిటి కోరుకున్నారు. మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు విరివిగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి అనంతా చార్యులు, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : సిపిఐ(ఎం)

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12*



మండలంలో ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు ఆలస్య మైతుంది రైతులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని కోరారు.శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సెంటర్ కు ఇప్పటివరకు దాదాపు 10,000 వేల క్వింటాల ధాన్యం వస్తే 2000 క్వింటాలు మాత్రమే కొనుగోలు జరిగిందని ఇంకా ధాన్యం రావాల్సి ఉందని కొనుగోలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని రైతులకు ఇచ్చే బార్దన్ బస్తాలు చినిగిపోయిన ఇస్తున్నారు దీనివలన కాంట వేసే సమయంలో రైతులకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం కొత్త బస్తాలు ఇవ్వాలని రైతులు వాపోతున్నారు. తడిచిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. దీనితో పాటు రైతుకు మద్దతు ధర ఇచ్చి సన్న వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్ల కూడా 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని, గతంలో బోనస్ జమకాని రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరానికి 30వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండలు బాగా ఉన్నందున అక్కడికి వచ్చే రైతులకు, హమాలీ కార్మికులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు కూర్చోవడానికి టెంట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు దండు రవి,బొల్లెద్దు సైదులు, శాఖ కార్య దర్శులు దండు నాగరాజు, దండు శ్రీను, సహాయ కార్యదర్శి అంతటి సత్య నారాయణ, రైతులు దండు రాములు,మేడి బిక్షం,బత్తుల రమణారెడ్డి, నంద్యాల వెంకట్ రెడ్డి, లింగారెడ్డి,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 14 నుండి 20 వరకు డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి:

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:-*

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అనే నినాదంతో 350 కిలోమీటర్లు 60 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.శనివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ..... హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు వీరితోపాటు నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, పెండెం రాజు, చుక్క రజినీకాంత్, ఎర్రవల్ల సాయి, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన...

...వార్త కథనానికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి
...పూర్తి నివేదికను పంపాలని ఎంఈవోకు ఆదేశాలు
...విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
...ఎంఈవో అంజయ్య



**చింతపల్లి,12ఏప్రిల్,ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించాల్సిన టీచర్లు వారి వృత్తి విలువలు తుంగలో తొక్కి ఏం చేసినా అడిగేవారు ఎవరూ లేరన్న ధీమాతో విధులకు డుమ్మాలు కొడుతూ ఉపాధ్యాయుల మధ్య రహస్య ఒప్పందం కుదుర్చుకుని నువ్వో రోజు, నేనో రోజు అని విధుల్లోకి హాజరవు తున్నారని శుక్రవారం వార్త పత్రికలో ప్రచురించిన "మండలంలో ఉపాధ్యాయుల ఫ్రెంచ్ లీవ్‌లు" అనే కథనానికి జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి స్పందించారు. పూర్తి నివేదిక పంపాలని ఎంఈవో నీరుడు అంజయ్యకు ఆదేశాలు జారీ చేశారు.కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ,ఎంఈవో నీరుడు అంజయ్య మండల పరిధిలోని చౌలతండా ,చాకలి శేరిపల్లి ప్రాథమిక


మండలంలో ఉపాధ్యాయుల ఫ్రెంచ్ లీవ్‌లు

పాఠశాలలను సందర్శించి పూర్తి నివేదికను శనివారం డిఈవోకు పంపినట్లు అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. సంబందిత పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించా లని,ఆ పర్యవేక్షణ బాధ్యత కూడా హెచ్ఎంలదేనని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహ పూర్వకంగా మెలగాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలిమరి....




## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బిల్యా నాయక్

*దేవరకొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*



దేవరకొండ నియోజకవర్గం ప్రజలపై ఆంజనేయస్వామి కృప ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ కోరారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలో బజరంగ్ దళ్, విశ్వవిందూ పరిషత్తుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరకొండ లో బజరంగ్ దళ్, విశ్వ విందూ పరిషత్తుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్ర దేవరకొండకి కొత్త శోభను తెచ్చిందన్నారు. అందరినీ కాపాడేది ఆంజనేయ స్వామి అని, ఆ భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలు అందించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కేటీఆర్ నుండి జన్మదిన శుభాశ్శీసులు పొందిన వెంకట్ గౌడ్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 12*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి మంత్రి కేటీఅర్ నుండి జన్మదిన శుభాశ్శీసులు పొందారు మండల యూత్ అధ్యక్షులు పుల్లెంల వెంకట్ గౌడ్. శనివారం ఆయన జన్మదినం సందర్భంగా హైద్రాబాదులో కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు అందు కున్నారు. ఆయన వెంట బోయపల్లి సాయి, చేగోని కళ్యాణ్, గోలి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గలమెత్తేది ఎర్రజెండా ఒకటే

ఈదులూరులో పాదయాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నాలుగు రోజులు 132 కిలోమీటర్లు 35 గ్రామాల్లో పర్యటన



**కట్టంగూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** పదవులున్న, లేకున్నా ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి ప్రభుత్వాలపై అధికారులపై ఒత్తిడి తెచ్చేది ఎర్రజెండా ఒకటేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో సిపిఐఎం కట్టంగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారానికై మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపోరు బాట పాదయాత్రను ప్రారం భించి మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న కానీ ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతాన్ని పెంచి పోషిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాలకు వచ్చి 18 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలంలో ఆసీఫ్ నహార్ కాలువ పూడిక తీసి తూములు షటర్లు మరమ్మతులు చేసి కట్టంగూర్ మండలంలోని చెరువులను కుంటులను నింపి రైతులను ఆదు కోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండుటు ఎండలో పాదయాత్ర నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈ పాదయాత్రలు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 15న నిర్వహించే మండల తహశీల్దార్ ముట్టడికి ప్రజలు ప్రజలు తరలి రావా లన్నారు. ఈ పాదయాత్రలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుమల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్రాచారి, జాల రమేష్, గర్ద సతీష్, ఊట్కూరు సుజాత శ్రీను, జాలా అంజ నేయులు, చిలుకూరు సైదులు,లక్ష్మయ్య, మూసుకు రవీందర్ పాదయాత్ర బృందం లో సభ్యులుగా ఉండగా ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీ ధర్, జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకన్న, జిట్టా సరోజ, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, వంటెపాక వెంకటేశ్వర్లు, పి.యన్. ఏం. జిల్లా అధ్యక్షులు కుమ్మరి శంకర్, మండల కమిటీ సభ్యులు, ఇటుకల సురేందర్, కట్ట బక్కయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, శాఖ కార్య దర్శులు, మారబోయిన లక్ష్మి నారాయణ, పెంజర్ల కృష్ణ, మాజీ సర్పంచ్ పున్న ఆగయ్య, శాఖ సభ్యులు కర్నాటి రాములు, నార్ల రాజు, దండేంపల్లి సత్తయ్య, గద్దపాటి రాములు పాల్గొన్నారు.

# "చట్టాన్ని రూపొందించిన ప్రపంచ జ్ఞానికే చట్టం కరువైంది"

...కలెక్టర్ ,ఎస్పీ ఆదేశాలను బేకాతరుల చేసిన మర్రిగూడ మండల అధికారులు

వివాదాస్పదంలో ఉండి కూడా అర్థరాత్రి విగ్రహ ప్రతిష్టాపన....



**మర్రిగూడ,12ఏప్రిల్,ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మర్రిగూడ మండల అధికారుల విచారణలో అపహాస్యం పాలైన సంఘటన మండలంలోని మేటిచందాపురం ఇందుర్తి గ్రామంలో చోటు చేసుకుంది.గత కొంతకాలంగా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహ ప్రతిష్టాపన కోసం గ్రామంలో రెండు చోట్ల నిర్మించేందకు వివాదానికి దారితీసింది. వెలి వాడల మధ్యలో ఉన్నదని ఒక వర్గం వాదించగా,గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణం చేపట్టాలని మరొక వర్గం మధ్య జరుగుతున్న వివాదాస్పదం మధ్యలో తీవ్ర పరిణామాలకు దారి తీసింది.అయితే శుక్రవారం కలెక్టర్ ఆదేశాలమేరకు మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాస్,ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి, ఎంపివో రవికుమార్,గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ సంఘనట స్థలాన్ని సందర్శించి,ఉన్నతాధికారుల ఆదేశాలను తిరిగి జారీ చేసేంతవరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరించి నిర్మాణాన్ని శుక్రవారం నిలుపుదల చేశారు.అయితే అదేరోజు అర్థరాత్రి సినీ ఫక్కీలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రపంచజ్ఞాని,రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పినట్లు విశ్వసనీయ సమాచారం.తెల్లవారేలోగా ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ,కనీసం శనివారం సాయంత్రంవరకు గ్రామ పంచాయతీ కార్యదర్శిగానీ,ఇతరత్రా సంబందిత మండల అధికారులుగానీ సంఘటన స్థలానికి చేరుకోకపోవడంతో పలు అనుమానాలకు దారి తీసింది.ఈ నేపథ్యంలో ప్రత్యర్థివర్గం వెంటనే స్పందించి అధికార ప్రభుత్వ నాయకులపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి,జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌కు ప్రత్యర్థివర్గం అయిన మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితానాగేష్ ఆధ్వర్యంలో శనివారం తక్షణ చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు మర్రిగూడ మండలం మేటిచందాపురం -ఇందుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా ఊరి చివరలో నిర్మాణ పనులు చేస్తుంటే,గ్రామ ప్రజలు,దళిత సంఘాలు, గ్రామ పెద్దలు ముఖ్యంగా యువత అంతా కలిసి తీవ్రంగా వ్యతిరేకించి విగ్రహాన్ని ఊరి మధ్యలో పెట్టాలని కలెక్టర్, ఎస్పి,ఎమ్మార్వోకులతోపాటు పోలీస్ స్టేషన్‌కు వ్రాతపూర్వకంగా కంప్లెంట్ చేయడంతో, ఈ నెల 11న స్థానిక ఎమ్మార్వో, ఎస్ఐ, ఎంపివిఓ, గ్రామ సెక్రటరీ అక్కడికి విచ్చేసి అనుమతులు లేకుండా ఎలాంటి విగ్రహాల ఏర్పాటు చేపట్టవద్దని అన్నారు.అయినప్పటికీ వారి ఆదేశాలను ఏమాత్రం



పట్టించు కోకుండా విగ్రహ నిర్వాహకులు అర్థరాత్రి రాజ్యాంగ నిర్మాతను, మహనీయుని ఒక బందిపోటు దొంగలాగా రాత్రి రెండు గంటలకు విగ్రహాన్ని నిలబెట్టడాన్ని గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ప్రస్తుతం కలెక్టర్ ఆర్డర్‌ను సైతం లెక్కచేయకుండా నిర్మాణ పనులు చేపడుతూ,ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని నిర్వహించాలని చూస్తున్న వారిపై ముందస్తుగా శాంతిభద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా తక్షణమే చర్యలు తీసుకొని,గ్రామ ప్రజలందరి కోరిక మేరకు విగ్రహాన్ని ఊరిమధ్యలో ప్రతిష్టించేలా చూడాలని గ్రామ,ప్రజలు,దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు శనివారం విలేకరులకు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: బీర్ల ఐలయ్య

*రాజపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పాల్గొన్నారు.. కొత్తజాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మీ మ్రపతి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పాముకుంట గ్రామంలో సిసి రోడ్డును, మల్లగూడెం గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి,సీసీ రోడ్డును, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. సింగారం గ్రామంలో సీసీ రోడ్డును,బూర్గు పల్లి,బొందుగుల, గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించారు. బొందుగుల గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్నారు. అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గాంధీజీ ,అంబెడ్కర్ ,రాజ్యాంగన్నీ చేతిలో పట్టుకొని గ్రామంలో ఉన్న వార్డుల్లో ర్యాలీ గా తిరుగుతూ వారి విలువులను ప్రజలకు తెలియజేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్న బియ్యంతో .. అయిలయ్య నిరుపేద కుటుంబ తో కలసి భోజనం చేశారు.గోళ్ళూరి కుమార స్వామి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ





సన్నబియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. బొందుగుల గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు లతో కలిసి ఆవిష్కరించారు. అయిలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల గొంతుక స్వాతంత్ర సమర యోధుడు ఉత్తమ పార్లమెంటరియంగా, ఉపప్రధనిగా,భారత దేశానికి సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఓ బిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన బొందుగుల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు, తపాస్ పల్లి, రిజర్వాయర్ నుండి బొందుగుల గ్రామానికి నీళ్ల తీసుకొని వచ్చారని రాబోయే రోజుల్లో కూడా రాజపేట మండలంలోని మల్ల గూడెం చెరువు నుండి రాజపేట మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని అన్నారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఎంపీడీవో నాగవేణి, ఇతర అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోత్ విఠల్ నాయక్, మేడిశెట్టి సురేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, నమిల కేదారి గౌడ్, అంకతి బాలయ్య, బొద్దుల నగేష్, రావుల హరిబాబు, రంగ నరేష్, బాల్ద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*తుర్కపల్లి ,ఏప్రిల్ 12 ప్రభాత వార్త:*

అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలన్నారు .గాంధీని అనుసరిస్తే గోచి కట్టుకోవాలని, అంబేద్కర్ ను అనుసరిస్తే సూటు, బూటు వేసుకోవాలన్నారు. ఒక మాదిగ బిడ్డ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిందని, ఆమె ఎవరో కాదు నా సతీమణి అని అన్నారు. భార్యా పిల్లలను కూడా పట్టించుకోకుండా ఈ సమాజం కోసం పాటుపడ్డ మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తల్లి పేరు సక్పాల్ నా బిడ్డ





పేరు పెట్టుకున్నానని, అంబేద్కర్ సతీమణి తీవ్రమైన పేదరికాన్ని ఎదుర్కొంటూ ఆయనకు సహకరించిందని, మహనీయులు పుట్టిన మాసం ఏప్రిల్ నెల నని , అందరూ అంబేద్కర్ మాలలు వెయ్యాలని అన్నారు. మాదాపూర్ గ్రామంలో పుట్టినందుకు గ్రామం గర్వపడే విధంగా బతికినానని, మందకృష్ణ మాదిగ అన్నట్లు నేను దళిత అల్లుడ్ని అని అన్నారు. ప్రతి ఇంటికి జై భీమ్ అని రాసి ఉండాలని, హెలికాప్టర్ నేను ఎక్కితే వాళ్ల కళ్ళు మండినాయని,హెలికాప్టర్ నే కొంటానని చెప్పినానని అన్నారు. మాదాపూర్ గ్రామ తలరాత మార్చి చూ పి స్తా న ని , అంబేద్కర్ ను ఓడ గొట్టిన అణగారిన వర్గాల కోసమే బతికిందని,అంబేద్కర్ జయంతి దుర్గమ్మ పండుగ చేసినట్లు చేయాలని, మీరు వేసిన తెల్ల బట్టలు ఇట్లనే కనిపించాలన్నారు.మన మహనీయుల చరిత్రలను తర్వాత తరాలకు అందించాలని కోరుకుంటూ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



ప్రభుత్వం అన్ని ఐకెపి, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో రైతుల వద్ద ధాన్యంను కొనుగోలు చేయడం వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రేపాకుల మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వేసవి కోతలు పూర్తవుతున్న సమయంలో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వరంగ శాఖలు అలసత్వం వల్ల రైతులు పండించిన ధాన్యాన్నితక్కువ రేటుకు మిల్లర్లకు అమ్ముకోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఐకెపి కేం ద్రాలను పెంచి కొనుగోలును వేగవంతంచేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు చిన్నం వీరమల్లు,పాశం వెంకటనారాయణ,రేపాకుల వీరస్వామి,దుగ్గి వేణు,పంగ వెంకటి,వెంకటేష్‌నాయక్ తదితరులు

## భజన పోటీలలో అన్నమయ్య భజన మండలికి మొదటి బహుమతి



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో అరవింద మాత 53వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన భజన పోటీలలో పట్టణానికి చెందిన శ్రీఅన్నమయ్య భజన మండలికి మొదటి స్థానం, రూ.10 వేల బహుమతి లభించింది. కార ్యక్రమంలో భాగంగా అన్నమయ్య భజన మండలి ఆ ధ్వర్యంలో అక్కడ నిర్వహించిన సంగీత గానలహరి, భక్తి గీతాలు అక్కడి ఆహుతులు, భక్తులు మెచ్చుకున్నారు. శనివారం శ్రీకనకదుర ్గ దేవాలయంలో శ్రీఅన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య ఆయన సతీమణి అనంతలక్ష్మిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం లో పాల్గొన్న భజన మండలి సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో వెన్న పద్మ,చారి, ఆండాలు,రంగమ్మ,వెంకటరమణ,ఆలయ అర్చకులు నర్సింహాచార్యులు,

## కార్మికులు పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 12, ప్రభాత వార్త :*

రైస్ మిల్ కార్మికులు నూతన వేతనా లు పొందడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించా లని ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య అన్నారు. శనివారం పట్టణంలో ని మిర్యాలగూడ రోడ్డులో గల పారు బా యిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ గేట్ మీటింగ్ నిర్వహించి ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం హక్కుల కోసం పోరాడి నూతన పెరిగిన వేతనాలు పొందడం జరిగింద ని, రైస్ మిల్లర్స్ కు పని బాధ్యత ల విషయంలో సహకరించి ఉత్పత్తి పెంచేందుకు కృషి చేయాలి అన్నారు. అలాగే యాజమాన్యాలతో కొత్త అగ్రి మెంట్లో చేర్చాల్సిన కార్మికుల సంక్షే మం కు సంబంధించిన ఇతర విషయా లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారుబాయిల్డ్ రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్య క్షులు సలిగంటి జానయ్య, యూనియ న్ ప్రధాన కార్యదర్శి మేక పోతుల వీరబాబు, కాకిలేటి సుబ్బా రావు, సోమగాని బాలకృష్ణ, అమర బోయిన ప్రసాద్ మోదాల సీతారాములు, గుండెబోయిన శ్రీను గడ్డం నాగరాజు, చల్లా శ్రీను కారింగుల అంజి, మీసాల నరేష్ ముత్యాల వీరయ్య, గోపి గణేష్ తదితరు లు పాల్గొన్నారు

## బిజెపి పాలనలో దేశ లౌకిక వాదానికి తిలోదకాలు



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక వాదానికి తిలోదకాలు ఇస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు. కేంద్రం ప్రభుత్వం రూపొందించిన వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా చౌక్ సమీపంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత తత్వ రాజకీయాలతో దేశ ప్రజల లో విభజనతో పాటు ఘర్షణలు సృష్టిం చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శిం చారు. భిన్నత్వంలో ఏకత్వం గా ఉన్న భారతదేశం లో అన్ని వర్గాల ప్రజల ఆచార సాంప్రదాయాలను మత విలువలను గౌరవించుకుంటూ ముందుకు నడుస్తున్నారని ముస్లిం మైనార్టీ వర్గాల కు ఇబ్బందులు కలిగించే కేంద్ర ప్రభుత్వ చర్యలను వక్ఫ్ చట్టాలను లౌకిక పార్టీ అయినా సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరించటం సామాజిక న్యాయం దిశగా సాగడాన్ని మాత్రమే సిపిఐ సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తే సిపిఐ పార్టీ లౌకిక తత్వ పార్టీలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, మామిడి నరసయ్య, జక్కుల శ్రీను, సత్యా వతి, రవీందర్ రెడ్డి, గోవిం ద్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*గరిడేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో శనివారం 15 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఉపయోగించి ఈ సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగాని సాంబయ్య లు తెలిపారు. మంత్రి ఉత్తం సహకారంతో గ్రామ అభివృద్ధి విషయంలో మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆ దూరి కోటయ్య, మీసాల వెంకటేశ్వర్లు, గండు ఎల్లయ్య, బెల్లంకొండ రఘు, మేకల సురేంద్ర, చెనగాని కిషోర్, మేకల చిట్టి బాబు, గండు కోటయ్య, మండల వీరస్వామి, బాతుకు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర్ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, కార్మిక నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరునగరుగంగాధర్ సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.గంగాధర్ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని అయన విగ్రహానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్నాయక్తో కలిసిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ సర్పంచ్గాపట్టణాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని, అదే విధంగా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్గా, రైతుల, హమాలీలసమస్యల పరిష్కారం కొరకు, కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కొరకు ఎంతో శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడునూకల వేణుగోపాల్రెడ్డి, ఎన్ఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి,దేశిడి శేఖర్రెడ్డి,25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్రెడ్డి, నాయకులు చిలుకూరి బాలు, చల్లా వెంకన్నయాదవ్, అబ్దుల్లా, అరీఫ్, బంటు లక్ష్మీనారాయణ, చక్రీనాయక్, బల్గూరి శ్రీనివాస్,



ధనావత్ భాస్కర్నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాసీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరునగరు గంగాధర్ విగ్రహానికి శనివారం మున్సిపల్ మాజీ చైర్మర్లు తిరునగరు భార్గవ్,నాగలక్ష్మి,మెరుగు రోశయ్య, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ బంటు శ్రీనివాస్, నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, రమేష్, ఖాదర్, సైదిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు రాయపూడి భవాని తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంగాధర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

*మిర్యాలగూడ. ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

హనుమాన్ జయంతి ఉత్సవాలు శనివారం మిర్యాలగూడలో ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. ఉత్సవాలలో భాగంగా శాంతి నగర్ శ్రీ రామాంజనేయ ఆలయం వద్ద విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం లో మెదక్ వ్యాస పీఠాదిపతి శ్రీ శ్రీ శాంతానంద గిరి మహారాజ్ స్వామీజీ భక్తులను ఉదేశించి మాట్లాడారు. హిందూ సంస్కృతి సంప్రదాయలు ఎంతో పురాతనం విశిష్టమైన వన్నారు. యువత వాటి ఆచార సంప్రదాయలను తెలుసుకొని పరమశక్తి మంతుడు అయిన హనుమంతుణ్ణి భక్తితో కీర్తిస్తూ ఆదర్శంగా జీవించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ శోభా యాత్ర ప్రారంభించగా పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా వేలాది మంది హిందూ బందువులు శోభా యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పల



శ్రీనివాస్ సుధాకర్. ఉమాకర్ రెడ్డి.సాయి యాదవ్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఈదులగూడెంలో మామిడి సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నర్సిరెడ్డి బండి యాదగిరి రెడ్డి. చల్ల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

## రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్

*భువనగిరి ,,ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

:ఏప్రిల్ 24న అలేరులో జరిగే పాల రైతుల రాష్ట్ర సదస్సునుజయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు.రాష్ట్ర రైతు సంఘంజిల్లా అఫీస్ బేరర్స్ సమావేశంజిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతభువనగిరి సుందరయ్య భవన్ లోజరిగింది.ఈ సమావేశం అనంతరం పాల రైతురాష్ట్ర సదస్సు కరపత్రంఆవిష్కరించిన తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమాటూరి బాలరాజు గౌడ్మాట్లాడుతూ ఏప్రిల్ 24 న ఆలేరు లో జరిగేపాల రైతుల రాష్ట్ర సదస్సునువిజయవంతం చేయాలని కోరార ు.రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధిఎ ొందుతున్నారని ,వ్యవసాయంతరువాత రెండవ ప్రధాన ఆధారంగా పాల ఉత్పత్తి ఉందన్నారుప్రకృతి వైపరీత్యాలతోవ్యవసాయం దెబ్బతిన్నప్పుడు



లక్షలాది కుటుంబాలకు పాల ఆదాయమే ప్రధాన వనరుగా ఉందని,పాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్ ,మంగ నర్సింహులు ,జిల్లా సహాయ కార్యదర్శి కోమటి రెడ్డి చంద్రా రెడ్డి,రైతు సంఘం నాయకులుదయ్యాల నర్సింహ, పాండాల మైసయ్య గోరె మియ్యా తది తరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలు

*ఆత్మకూర్ (ఎం) ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*

ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని వినాయక మండపం ఓల్డ్ సిటీ చౌరస్తా వద్ద బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 198 వ జయంతిని పురాస్కరించుకొని పూలే చిత్రపటానికి క్యాండిల్స్ తో ఘనంగా శనివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నమన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారన్ని , స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళిలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,శివాజీ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, ఓల్డ్ సిటీ పెద్దలు డబ్బేటి దయానంద్ గౌడ్,పంజాల శంకర్ గౌడ్, రంగా పరుశరామ్ గౌడ్, యువజన మిత్రులు తదితరులు పాల్గొన్నారు.






# బార్ కౌన్సిల్ అధ్యక్షుడికి ఘన సన్మానం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



బార్ కౌన్సిల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నేతి సత్యనారాయణ, భూపతిరెడ్డిలనుటిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య అధ్వర్యంలో శనివారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కక్షిదారుల సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్తో పాటున్యాయ సేవా సదన్ల ద్వారా పేదలకు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలన్నారు. చట్టాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా నిబద్దతతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబిసిసెల్ నియోజకవర్గ సమన్వయకర్తమెరుగు శ్రీనివాస్,గంధం రామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, ఎన్ఎస్యుఐ జిల్లాఅధ్యక్షులు ఎంఏ అరీఫ్ మాలి కాంతారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, గోపి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే.

*మాడుగులపల్లి, ఏప్రిల్ 12ప్రభాతవార్త*



మండలం లోని చిరుమర్తి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో స్థానిక నాయకులతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి. అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఏ రాష్ట్రం లో లేని విదంగా పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణి చేస్తుందని మాట్లాడారు. కార్యక్రమం లో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు గడ్డం వేణు గోపాల్ రెడ్డి, పుల్లెం ల సైదులు, గడ్డం పురుషోత్తం రెడ్డి, మునుగోటి యాదయ్య, కళ్ళు శ్రీనివాస్ రెడ్డి, చిరుమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్ తాళ్లపల్లి లక్ష్మి సత్య నారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

*మాడుగుల పల్లి, ఏప్రిల్ 12ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొని నిర్వహిస్తున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్థులను ఎమ్ పి డీ ఓ కార్యాలయం లోసీనియర్ అసిస్టెంట్ నామ మల్లయ్య స్వీకరిస్తున్నట్లు ఎమ్ పి డీ ఓ తిరుమల స్వామి తెలిపారు. శనివారం నాటికి మండల వ్యాప్తంగా 600 దరఖాస్తులు వచ్చినట్లు కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య తెలిపారు.



# నిరుపేదల ఆర్యవైశ్యుల అభ్యున్నతికి చేయూతనివ్వాలి

## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి

నేరేడుచర్ల ఏప్రిల్ 12..(ప్రభాతవార్త

నిరుపేదల ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు, ఆయన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా నేరేడుచర్లకు వచ్చిన సందర్భంగా స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు రాజకీయ రంగంలో ఎదగాలని, ఉత్సాహంగా ఉన్నవారిని పార్టీలకతీతంగా ప్రోత్సహించాలన్నారు, నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా



కృషి చేస్తానన్నారు, శాస్త్ర సాంకేతిక రంగాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలనికోరారు, జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో ఆర్యవైశ్య భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు, ఆర్యవైశ్య పారిశ్రామికవేత్తలు నిరుపేద ఆర్యవైశ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని కోరారు, మొదట ఆయనను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, సభ్యత్వ సేకరణ పుస్తకాలను రాజీవ్ యువశక్తి దరఖాస్తులను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, భువనగిరి అంజయ్య, టిఎన్ స్వామి,గెల్లిలక్ష్మీ నరసింహారావుకొత్త లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీలు ఊటుకూరి నటరాజ్, గొళ్ళ సుధాకర్, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్తలు గుండా సత్యనారాయణ , రాచకొండ అంజయ్యజిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల పుల్లయ్య, నీల శ్రీనివాస్ , మురారిశెట్టి రమేష్ , యాద ఎల్లయ్య,గజ్జల కోటేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, కందిబండ సురేష్, కట్టమూరి మధు, జగిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ కవిత అనిచిత వ్యాఖ్యలు సమంజసం కాదు

## నియోజకవర్గ ఇన్ చార్జి సరికొప్పుల

నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఎం ఎల్ సి కవిత అనుచిత వ్యాఖ్యలు సమంజసం కాదని జనసేన పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు, ఆయన శనివారం నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూఇటీవల ఒక మీడియా ఛానల్ కి ఇంటర్వ్యూ ఇస్తూ ఎమ్మెల్సీ కవిత పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటిషన్ కాదని అనుకోకుండా డిప్యూటీ సీఎం అయ్యారని వ్యాఖ్యానించడం పట్ల జనసేన కార్యకర్తలు



పవన్ కళ్యాణ్ అభిమానులు మండిపడుతున్నారని అన్నారు, పవన్ కళ్యాణ్ కు ఉన్న వందల కోట్ల ఆస్తిని వదిలేసుకొని, ఇప్పటికీ తెలుగు ఇండస్ట్రీలో అగ్రగామిగా ఉంటూ ఆ స్టార్ దం వదులుకొని ప్రజల పట్ల సమాజం పట్ల దేశం పట్ల ఇష్టంతోటి జనసేన పార్టీ స్థాపించి పది సంవత్సరాలుగా కష్టపడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికలలో 100!! విజయాన్ని అందుకొని, ఈ కూటమి ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి రోడ్ల నిర్మాణాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ మూలకి వెళ్ళిన ప్రజలనీరాజనాలను అందుకుంటున్న వ్యక్తిని ఎమ్మెల్సీ కవితఇలాంటి వాఖ్యలు చేయడం హాస్యాస్పదం గా ఉందని అన్నారు, కుంభకోణాలకు పాల్పడి జైలుకు వెళ్లొంత సీరియస్ రాజకీయాలు పవన్ కళ్యాణ్ చేయారని ఎద్దేవా చేశారు, పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కవిత ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు కొమ్మరాజు శ్రీను. దాసరి వాసు నాయుడు. వెంకట్ . సాయి చరణ్. మచ్చ పవన్ కళ్యాణ్. రాకేష్ నాయుడు. అంజి. వెంకన్న. బాలు జన సైనికులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా శ్రీహనుమత్ విజయోత్సవం



మేళ్లచెరువు ఏప్రిల్ 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీసీతారామ ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం శ్రీహనుమత్ విజయోత్సవ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామివారికి సింధూరంతో అలంకరణ, అనేక రకాల పుష్పమాలలతో అలంకరణ, హనుమా చాలీసా పారాయణములు, హనుమత్ స్తోత్రములు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శి వవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,యాతవా కిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదా చార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టరోశేషు,మారేపల్లి పవన్‌కుమారా చార్యులు,స్వర్ణ యాజి వెంకట నారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు ఏప్రిల్ 12 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం లో శనివారం చైత్ర పూర్ణిమ సందర్భంగా శ్రీ వి ష్ణు స హ స్ర నామపారాయణములు, సుదర్శన యాగములు, హోమములు, ప్రత్యేక అభిషేకములు, మంగళహారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో అనేకమంది వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవం

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్12,(ప్రభాతవార్త):

హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం లో కొలువైవున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ విజయోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. ఆంజనేయస్వామి కి మాన్యుసూక్తం మంత్రంతో అభిషేకం,సింధూరంతో అలంకరించి నాగవల్లి దళాలతో సహస్రనామార్చన కార్యక్రమాలను నిర్వహించారు. పులిహోర, దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఆరగింపు నీరాజన మంత్రపుష్పం పఠించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు సాధికారిత సాధించాలి



నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాత వార్త

మహిళలు సాధికారిత సాధించాలని హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సభ్యులు సాముల రామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో కృష్ణకుమారి ట్రస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు, మహిళలు ఆర్థిక స్వాలంబన కోసం శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు చేస్తూన్న ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రతి గృహిణి సద్వినియోగం చేసుకొని స్వతంత్రంగ ఆదాయాన్నిపెంపొందించుకోవాలన్నారు, ఈ ట్రస్ట్ అభివృద్ధి కోసం లక్ష రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. తన వంతు సహకారం తో పాటు ప్రభుత్వపరంగా అందించే సహకారాలకు తన తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులుపెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ హుజూర్ నగర్ సీనియర్ న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, నెట్టె సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ , అంబటి శ్రీనివాస్ రెడ్డి , కవి నందిగామ రత్నకుమార్ ,సుంకర ప్రదీప్తి,ఆరిబండిసావిత్రి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త

33 కెవి గరిడేపల్లి ఫీడర్ లైన్ కింద గల చెట్టు కొమ్మలును తొలగించుటకు ఈనెల 13న ఆదివారం ఉదయం 08.00 గంటల నుండి 11.00 గంటల వరకు మండలంలోని 33 కెవితెలుగు రామయ్య గూడెం సబ్ స్టేషన్, 33 కె.వి ముకుందాపురం సబ్ స్టేషన్ లలో విద్యుత్ సరఫరా లో అంతరాయము ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలనిట్రాన్స్ కోఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం తెలిపారు

## సమాజ విభజనకే వక్ఫ్ చట్టం




నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాత వార్త

సమాజాన్ని విభజించి హిందూ సమాజం పై పట్టు సాధించేందుకే కేంద్రంలోనిఎన్ డి ఏ ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ఆరోపించారు. శనివారం నేరేడుచర్ల లో సిపిఐ బృందంతో వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూదేశంలో ఉన్న మెజారిటీ మతస్తులైన హిందువుల ఓటర్లను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నమే ఈ చట్టం అని, 2019 కంటే 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ 60 పార్లమెంట్ స్థానాలను కోల్పోయిందని, ప్రజలు బిజెపికి దూరమవుతున్న విషయం గమనించిబిజెపి మతాల మధ్య చిచ్చులు పెట్టి ప్రధానంగా ముస్లిం మతాన్ని లక్ష్యంగా చేసుకొని వారి మతానికి చెందిన మదర్సాలను స్మశాన వాటికలను, మసీదులను ఆస్పత్రులను ఇతర ఆస్తులను స్వాధీన పరుచుకోవడానికెనని ఆరోపించారు ఈ చట్టాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు, అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు ప్రజల క్షేమం కోరుకునే వాళ్లంతా మతపరమైన విభజనను వ్యతిరేకించాలని కోరారు,ఈ నిరసనకార్యక్రమంలో వ్యవసాయ కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరిచే భరత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్, వ్యవసాయ కార్యదర్శి సంఘం నాయకులు శీలం రాంబాబు జిల్లా ఉపాధ్యక్షుడు నాగ భద్రం లాల్ సాబ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## పుట్టగూడెం తండాలో హనుమాన్ జయంతి

రాజాపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



రాజాపేట మండలం పుట్టగూడం తండాలో శనివారం రాంజీ నాయక్ చౌహాన్ అధ్వర్యంలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి నిర్వహించారు. ఆంజనేయ స్వామి భక్తు లు, గ్రామస్తులతో ఆలయంలో పూజలు చేసి గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందు నాయక్, గణేష్ నాయక్, రమేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, ప్రవీణ్ నాయక్, కుమార్ నాయక్, భాస్కర్ నాయక్, నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్, నితిన్ నాయక్, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ వరంగల్ సభ పోస్టర్ ఆవిష్కరణ



రాజాపేట ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరగబోయే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ పోస్టర్ ను శనివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాజపేటలో ఆవిష్కరించారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎవరు అడ్డుపడిన బిజెపి ఊపు ఆగదు.

## ..బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్



రాజపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని కార్యకర్తలంతా ముక్తకంఠంతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గావ్ చలో బస్తి చలో కార్యక్రమం శనివారం నిర్వహించారు. గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్లు ఊడ్చి స్వచ్ఛ భారత్ నిర్వహించారు. బిజెపి అల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబయ్ పాటిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అవినీతిలోకి కూరుకుపోయిందని, అతి తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడా కట్టుకున్నదని అన్నారు. తెలంగాణలో బిజెపి పాగా వేయకుండా కాంగ్రెస్ అడ్డుపడుతోందని కానీ ఎప్పుడో బిజెపి 8 మంది ఎంపీలతో పాగా వేసిందన్నారు. బూత్ కార్యకర్తలు పని తోటే దేశవ్యాప్తంగా గల్లీ గల్లీకి బిజెపి పాకిందన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా బిజెపి కి కార్యకర్తలు పనిచేస్తున్నారని ప్రభుత్వ ఏర్పాటుకు మరింత కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు మేకల రమేష్, భూత్ అధ్యక్షులుసోమసాని చంద్రం, బిర్రు సురేష్, చిగుళ్ల బీరప్ప, సంగెం మధు, సీనియర్ కార్యకర్తలు ఎసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సోమసాని అశోక్, కాసోజు సంపత్, గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాస్, ఎక్కలదేవి శ్రీనివాస్, బూర్గు శేఖర్ రెడ్డి ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, ఐరెని శ్రీధర్, జెన్నసిద్దులు, ప్రధాన కార్యదర్శి కోయ మధు, కోయ ఉపేందర్, చింతం వేణు, దిడ్డి సత్యనారాయణ, గొట్టిపాముల సాయి, ఎక్కలదేవి శ్రీహరి, పొన్న సంతోష్, దిడ్డి నర్సింహులు, మహ్మద్ ఖాజా, నాగపురి ప్రవీణ్, కోయ హరినాథ్, పాల్గొన్నారు. అబ్బాయి పాటిల్ కు అశోక్ గౌడు కృతజ్ఞతలు చెప్పారు

## ఘనంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు




.ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఆలేరు పట్టణం గౌడ సంఘంలో ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్ ఆవిష్కరించారు. అనంతరం కార్మిక అమరవీరుల కు మౌనం పాటించి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్దన్, అరుణక్క, అనురాధ, బి.భూమయ్య, సీతారామయ్య, రాష్ట్ర కార్యదర్శులు గంట నాగయ్య, శ్రీధర్, సూర్య శివాజీ, గీత, హారిత, మనక్క, భారతి, సీత, దాసు, బ్రహ్మానందం, శివకుమార్, నరేష్, దయాకర్, సైదులు, టి శ్రీనివాస్, గౌని నాగేశ్వరరావు, సంజీవ, మంగళా, మల్లికార్జునరావు, ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. బిక్షపతి, ఐ ఎఫ్ టి యు యాదాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్, గద్దం నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు అడవయ్య, ఇక్కిరి సహదేవ్, బేజాడి కుమార్, రాజయ్య, బూష శ్రీశైలం, ఉరడి రామచంద్రు, మైసయ్య, సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



తుర్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి చందనాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుల్లా కృష్ణ, పోరెడ్డి పాపయ్య, ఎలగల రాజయ్య, ఎలగల ఆంజనేయులు, పోరెడ్డి శ్రీనివాస్, తుల్లా రమాకాంత్, తుల్లా రంగనాథ్ ,బోరెడ్డి రాంరెడ్డి పడాల చంద్రం ,డాక్టర్ చెన్న కిష్టయ్య, డాక్టర్ దేవయ్య ,పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పడాల శ్రీనివాస్ ,బోరెడ్డి సంతోష్ రెడ్డి, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ధనావత్ శంకర్ నాయక్ ,చాడ భాస్కర్ రెడ్డి, బానోతు శత్రు నాయక్ ,పడాల శ్రీకాంత్, కొక్కొండ లక్ష్మీ నారాయణ, ఎల్‌పిసి ఆంజనేయులు, కందుకూరి బాలరాజ్ ,కందుకూరి అమర్నాథ్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా ముగిసిన విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవాలు

రాజపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

చల్లూరు గ్రామంలో మూడు రోజులపాటు కొనసాగుతున్న శ్రీ గణపతి శ్రీ అభయాంజనేయ స్వామి వార్ల విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. శనివారం సుప్రభాతంతో ప్రారంభమై మూల మంత్రం, యంత్ర ప్రతిష్ఠ, బలిహరణ, మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, శ్రీ గణపతి శ్రీ అభయాంజనేయ స్వామి సహస్రనామ ఆకు పూజ శ్రీ సీతారామస్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగాయి. కురువతి శ్రీనివాసచార్య ఆధ్వర్యంలో శాంతి బలిహరణ, అఖండ దీపారాధన, జలాధివాసం, విష్ణు సహస్రనామ పారాయణం, సుందరకాండ పారాయణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ముగింపు రోజు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయగా నిర్వాహకుల సత్కరించారు. తాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి స్నేహలత రెడ్డి దంపతులతో పాటు గ్రామంలోని భక్తులు ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం



తుర్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాత వార్త

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమమని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు తుర్కపల్లి మండలం తిరుమలపురం, వీరారెడ్డిపల్లి, ఎంజి బండల్ గ్రామాల్లో కార్యక్రమాన్ని జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ, అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకొని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకేన్ వెంకటేష్, ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ సొన్నాయిల రఘు, మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్, మహిళా కార్యదర్శి సరిత, సీనియర్ నాయకులు ఏలగల వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కొండాపురం, పెద్దతండ, వేల్పుపల్లి ,వీరారెడ్డిపల్లి, గ్రామాల్లో గుడి, బడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు . మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీ నారాయణ, ఆకుల రమేష్, గోనె కృష్ణ, మాలోతు రమేష్ నాయక్, జక్కుల వెంకటేష్, బీనారం కనకయ్య, నరసింహులు, జంగయ్య, గణేష్, అశోక్ బర్ల లచ్చయ్య ,ప్రభాకర్, వెంకటేష్, ప్రసాద్ , గోగిఖర్ శీను, ముస్తఫా, గణేష్, చిన్న భాను రెడ్డి, పాల్గొన్నారు

## పోస్టర్ ఆవిష్కరణ..

ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త



సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆలేరు మండలం కమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ చట్టం 2007 గ్రామ గ్రామాన అవగాహన కల్పించడం కోసం శనివారం పట్టణం లో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ ఐ రజినికర్ చేతుల మీదుగా పోస్టర్, ఫ్లెక్సీ, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జెనరల్ కుండె సంపత్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు చింతకింది మల్లయ్య, జిల్లా నాయకులు బొమ్మకంటి లక్ష్మి నారాయణ, కొలనుపాక అధ్యక్షులు గాదె రాజిరెడ్డి, పాలిగాల రాములు, వల్లల మధు సుదన్, సంగు రవిందర్, దూదల స్వామి, గుండు జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 22 లక్షలు విలువచేసే 111 మొబైల్ ఫోన్లు రికవరీ ఫోన్స్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి



*ఎస్పీ నరసిం ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 22 లక్షల రూపాయల విలువ గల 111 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. అధనపు ఎస్పీ నాగేశ్వరావు కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షి ప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డాట్ (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్) సీఈ ఐ ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2024, 2025 రెండు సంవత్సరాల కాలంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 2238 ఫోన్లు పోయినట్లు పిర్యాధులు వచ్చాయి వీటిల్లో జిల్లా పోలీసు 1362 ఫోన్లును గుర్తించి సబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందించడం జరిగిందని, జిల్లాలో ఫోన్ల 61 !! తో రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. పోలీసు శాఖ కృత నిచ్చాయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించ్డమ్ జరిగినది అన్నారు. ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సిబిఐ, సిఐడిలాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్దం అన్నారు. పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో ృజరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ ,పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషణ రావు, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

## శ్రామిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం,ప్రభుత్వ రంగ రిజర్వేషన్లు కాపాడాలి,కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలి.. హెచ్ యు సి,ఫార్మా,భూములపై ముఖ్యమంత్రి స్పందించాలి ,దేశంలో శ్రామిక వర్గ రాజ్య స్థాపనే లక్ష యంగా పార్టీ పనిచేస్తుందని, సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుండి 14 వరకు క్షేత్రస్థాయి వరకు సామాజిక అధ్యయన యాత్రలు చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.శనివారం పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మత,కుల గర్షణలు,మహిళలపై దాడులు పె చ్చరిల్లిపోయాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, మనువాద,కార్పొరేట్ విధానాలను అనుకూలంగా బిజెపి పనిచేస్తుందని విమర్శించారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి నుండి ఈ నెల 14 అంబేద్కర్ వర్ధంతి వరకు పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో అధ్యయన యాత్రలు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా కులగణ న చేపట్టాలన్నారు.రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన దానిపై కేంద్రం పెదవి ఇప్ప డం లేదన్నారు.రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఇక్కడ ఒక మాట,అక్కడ ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై పెను బారాలు మోపారన్నారు. గ్యాస్ ధరల వల్ల 7300 కోట్ల భారం, పెట్రోల్ ,డీజిల్ వల్ల 73 వేల కోట్ల భారం ప్రజలపై పడిందన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి, టెలికం,విశాఖ ఉక్కు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుంద న్నారు.ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లను నిరుపయోగంగా వ ా రి పో త ు న్నా య ు ని , వా టి ని కాపాడుకోవాలన్నారు,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఒక్క రైల్వేలోనే 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని బర్తీ చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారులకు వచ్చి నేటికీ అమలకు నోచుకోలేదన్నారు. హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూములు విషయంలో బిజెపి ఎంపీల పాత్ర ఉందని వార్తలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం దానిపై స్పష్టత ఇవ్వాలన్నారు.ఫార్మా భూములకు సంబంధించి రైతులకు ఇచ్చిన హామీలు ప్రతి రైతుకు 120 కుంటల భూమి,ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని ఆహామీని,2013 చట్ట ప్రకార నష్టపరిహారం అందించిన తర్వాతే ముందుకు పోవాలని సూచించారు.హెచ్ యు సి,ఫార్మా, రామోజీ భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశానికి ముందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, మల్లు లక్షి ్మలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్షి ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, చెరుకు ఏకలక్షి ్మ, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ , పులుసు సత్యం, నాయకులు వట్టెపు సైదులు, పోషణ బో యిన హుస్సేన్, వజ్జె శ్రీను, యాదగిరి, చినపంగి నరసయ్య, నెమ్మాది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.






## తాటి చెట్టు పై నుండి క్రిందపడిన వ్యక్తికి తీవ్ర గాయాలు

*మద్దిరాల/ ఏప్రిల్ 12: ప్రభాతవార్త:*



తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం పోలుమల్ల గ్రామానికి చెందిన కాసగాని పాపయ్య వయసు 52 సంవత్సరాలు రోజు మాదిరిగల తన సొంత వ్యవసాయ భూమిలో తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవ శాత్తు కాలుజారి కింద పడటంతో అతనికి కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు శనివారం గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు రమేష్ రేసు వెంకన్న ఆవిలయ్య మండల గీత కార్మిక సంఘం అధ్యక్షులు తొట్ల ప్రభాకర్ నూతనకల్ సొసైటీ అధ్యక్షులు బూడిద మల్లయ్య అతన్ని పరామర్శించి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ..ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

*మోతె..ఏప్రిల్ 12 ప్రభాత వార్త..*



క్రీడలు శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని భీక్యతండా గ్రామంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి క్రీడలపై ఆసక్తి చూపుతూ ఒకే వేదికలపై స్నేహబంధాలతో క్రీడలలో రాణించడం మంచి సంతోషకరమైన విషయమని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి వచ్చి క్రీడల్లో పాల్గొన్న కార్యదర్శులకు అభినందనలు తెలుపుతూ క్రికెట్ ఆటలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ కార్యాలయంలో కల్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందాలని అన్నారు .అదేవిధంగా ప్రభుత్వం పేదలను లబ్ధి చేకూర్చడమే లక్ష యంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో ఆంజనేయులు ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాతృనాయక్ ఎంపీటీసీ లలితా భాస్కర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు హలావత్ స్వామి, పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షుడు పోలేపల్లి సురేష్ , బక్కయ్య, అశోక్ కుమార్ నాగరాజు ,సంపత్ కుమార్, నగేష్ తిరుపతి ,సురేష్ ,శ్రీకాంత్ , రాము ,మురళి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప _ంగా శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్‌లోని పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని పెట్టి పట్టణ పురవీధుల గుండా హనుమాన్ జెండాలను పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసం ఉండి హనుమాన్ చాలీసా పఠనం, రామనామ జపంతో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ చైర్మన్ సందగళ్ల నాగరాజు, ఊడుగు రమేష్, బత్తుల విప్లవ్‌కుమార్, మెగుదాల రమేష్‌గౌడ్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, పస్తం



గంగరాములు, కంచరకుంట్ల రాంరెడ్డి, పాశం సంజయ్‌బాబు, కాంశెట్టి చంద్రశేఖర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోడిగె బాలక్రిష్ణ, బొబ్బిళ్ల రాజేందర్, సందగల్ల విజయ సతీష్, తాడూరి పరమేష్ మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, వర్కాల రవి, చింతల ప్రభాకర్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్

బీబీనగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ సభ్యులందరూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు, జైనపల్లి గ్రామాల్లో బీజేపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎవరిని అడిగిన రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది బీజేపి నేనని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బీజేపిని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు అహర్నిశలు కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, రచ్చశ్రీనివాస్, మండల బీజేపి అధ్యక్షుడు ఇజ్జమూరి ప్రభాకర్, సీనియర్ నాయకులు భువనగిరి స్వామి గౌడ్, కొలన్ లక్ష్మారెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి,పసలాది రామ్ చందర్, భువనగిరి సదానందం మండలం ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, కడెం పాండురంగం, నీలం లక్ష్మణ్, మల్లేష్, బూత్ అధ్యక్షులు కుర్మిల భాస్కర్ గౌడ్, జల్లి అభిలాష్, మంద శ్రీశైలం, బర్మా గణేష్, మోటె మహేష్, కడెం సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ లో మళ్ళీ గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే

మోతె. ఏప్రిల్ 12ప్రభాత వార్త..

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అని మోతే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మోతే మండలం సర్వారం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు ఇంట్లో శనివారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ మోతే మండల సన్నాహక సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ..తెలంగాణ జాతిపిత,బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారి నాయకత్వంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ 25 వ రజతోత్సవ మహాసభకు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారి నాయకత్వంలో మోతే మండలం నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జానీ పాషా మండల నాయకులు గూగులోతు శంకర్ నాయక్, మైనంపాటి



శ్రీనివాస్ రెడ్డి, పలుసు మాల్సూర్ గౌడ్,మిక్కిలినేని సతీష్ మాజీ సర్పంచులు నరసింహారావు, గాంధీ, కోడి లింగయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

తుంగతుర్తి.ఏప్రిల్ 12. ప్రభాతవార్త



భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బిజెపి నేతలు విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని ప్రజలందరూ మేల్కొని వాళ్ల కుట్రలను ఎదుర్కోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.శనివారం మండల పరిధిలోని గొట్టిపర్తి. బాపన్ భాయ్ తండా.రావులపల్లి. ఏనకుంట తండా గ్రామాలలో ఏఐసీసీ పిలుపుమేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారి ఆదేశాల మేరకు. జై బాపు.జై భీమ్. జై సం విదన్ ర్యాలీని ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం బడుగు బలహీన వర్గాల తోపాటు దళితులకు గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సమాన వాటా కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఈ దేశంలో రాష్ట్రంలో పేద ప్రజలకు దళితులకు గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాజ్యాంగ రక్షణ కోసం యువకులు ప్రజలు చైతన్యవంతులు కావాలనిఅన్నారు. గత పది ఏళ్లకు పైగా భారతదేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన కొనసాగి స్తుందని అన్నారు.రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కేంద్రంలో బిజెపి పార్టీ ప్రజల హక్కులను భంగం కలిగిస్తుందని అన్నారు.ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై పై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జై బా పూ.జై భీమ్. జై సావిదాన్ తుంగతుర్తిమండల కోఆర్డినేటర్. మాచర్ల అనిల్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి.మాజీ సర్పంచ్ చందా వెంకన్న.సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొందరాజు. పెదబోయిన అజయ్ కుమార్. చింతకుంట్ల విటల్.మాచర్ల ఉపేందర్. చింతకుంట్ల రవి. నన్నబోయిన సుధాకర్ యాదవ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా హనుమజ్జయంతి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



శ్రీరామ భక్తుడు, అంజనీపుత్రుడు హనుమజ్జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించారు... ప్రత్యేక వాహనంలో ఆంజనేయస్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ఉంచి భక్తులు జై శ్రీరామ్ శ్రీ హనుమాన్ నినాదాలతో పట్టణంలోని భక్తాంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ బొడ్రాయిబజార్, వాణిజ్యభవన్ సెంటర్ మీదుగా కొత్తబస్టాండ్ తో పాటు ప్రధాన వీధుల గుండా సాగింది. చిన్నా పెద్ద తేడాలు లేకుండా యువకులు కాషాయ జెండాలు ధరించి పెద్ద ఎత్తున జైశ్రీరామ్ నినాదాలు ఇవ్వడంతో వీధులన్నీ జై శ్రీరామ్ నినాదంతో మారుమోగాయి. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కారింగుల వెంకన్న, భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ పసునూరి దినేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు చింత వెంకన్న, భజరంగ్ దళ్ పట్టణ సంయోజక్ పున్నం సందీప్, ఉపాధ్యక్షులు బైరు విజయక్రిష్ణ, సహ కార్యదర్శి సోమా చంద్రశేఖర్, నాయకులు చలమల నరసింహ, సలిగంటి వీరేందర్, సలిగంటి శ్రీనివాస్, ఆర్రురి శివతో పాటు పెద్ద ఎత్తున యువకులు మహిళ భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా హనుమాన్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకల ర్యాలీని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భజనలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, కోశాధికారి పోలోజు శ్రీనివాసచారి, పోలోజు శ్రీధర్‌బాబు, దేప రాజు, గోశిక భిక్షపతి, రామదాసు, వీరేశం, ముత్యాల సత్తిరెడ్డి, శివ, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, బడుగు బాలరాజు, గంజి మార్కండేయ, బడుగు జయప్రకాష్, బడుగు శ్రీరాములు, గోశిక నర్సింహా, పోలోజు రాజుచారి, పోలోజు శ్రీలత, వనం మమత, ఉప్పు సరిత, కోణం వినోదలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో భగ్గుమన్న విభేదాలు

నాగారం ఏప్రిల్ 12 ప్రభాత వార్త

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలి అని ప్రయత్నం చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి సభ్యులు రాహుల్ గాంధీ,సోనియా గాంధీ మల్లిఖార్జున ఖర్గే భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షణకై చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని దేశం అంతటా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజక వర్గం నాగారం మండల కేంద్రం వర్ధమానుకోటలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.ర్యాలీ నిర్వహించే సమయంలో సమన్వయ లోపం తొ నాయకులు రెండు వర్గా లుగా ఏర్పడి మాట లతో మొదలై చిలికి చిలికి గాలి వానలాగ చివరికి రెండు వర్గాల మధ్య తోపులాటలకు దారి తీశాయి. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ సవాళ్లు వి సురుకున్నారు..స్థానిక సంస్థలు దగ్గరగా ఉన్న తరుణంలో కాంగ్రెస్ లో కొట్లాట వలన పార్టీ నష్టపోయే పరిస్థితి ఉన్నది.ఏది ఏమైనా కాంగ్రెస్ పెద్ద నాయకులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను సమన్వయం చేయాలని పలువురు రాజకీయ ప్రముఖులు అనుకుంటున్నారు.



# ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

:ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని తీసుకురావాలనె ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి అన్నారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని భవనంలోజిల్లా అధ్యక్షులు చింతల శీను అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆర్ ఎల్ మూర్తి మట్లాడుతూ.... ఇంటర్లో సంస్కృతిని ద్వితీయ భాషగా తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ.. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా వాటిలో సుమారు లక్షన్నరకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇప్పటి వరకు తెలుగు, హిందీ ద్వితీయ భాషగా కొనసాగుతూన్నాయి . ఇప్పుడు సంస్కృతాన్ని తీసుకుని రావటం వల్ల సరైన బోధనా సిబ్బంది లేక విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో పదవ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేస్తూ 2018 లో చట్టం తీసుకురాగా దీని ద్వారా ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సంస్కృతాన్ని నేర్చుకునే పరిస్థితి లేకపోవడంతో ఇంటర్ లో సంస్కృతాన్ని తీసుకుని రావటం వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది. కావున ఇంటర్ బోర్డ్ సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకురావాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ, అదేవిధంగా భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభలను ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతున్నందున తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని




తెలంగాణలో పోరాడుతుంది. విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపింస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు.ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం తీసుకువస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారాని,రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మల్లేశం,జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు శివాని, జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్,జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జగన్,కార్తీక్, ఉదయ్, నేహాల్ పూజిత హిందూరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*మోత్కూర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో భక్తులు ఉదయం నుండే చండూరం పూజలు చేసి సుందరంగా ఆలయాలను తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో యువకులు బైకులపై కాషాయ వస్త్రాలు ధరించి హనుమాన్ జండాలను ధరించి ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. పురోహితులు లక్ష్మణమూర్తి పారునంది సూరిబాబు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోహనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, గుండు శ్రీను, గుణగంటి శ్రీధర్, అన్నేపు నరసింహ, పాలోజు శేఖర చారి, నూనెముంతల సాయి హర్షిత్, దంతూరి భాను, బిల్లపాటి మహేందర్ రెడ్డి, సాకినాల వివేక్, సాయి విగ్నేష్, రాజశేఖర్, బద్దిశెట్టి సంతోష్ తదితరులు నాయకులు గుండగోని రామచంద్ర, జంగా శ్రీను, కళ్యాణ్ చక్రవర్తి, వారల యాదగిరి, ఎడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*

మండలంలోని కూరెళ్ళ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం నిరసన కార్యక్రమని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ శుంకం పేరట పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచదేశాల నుంచి దిగుమతి చేసుకునే చమరు పెట్రోల్ , డీజిల్ చమురు ధరలు తగ్గినా కేంద్ర ప్రభుత్వం రేట్లు పెంచడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ఈ దేశంలో అనుసరిస్తుందని విమర్శించారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని లేదంటే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉజ్వల యోజనలో ఇచ్చిన గ్యాస్ ధరల పెంపు జరగలేదని, ఈసారి కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల వినియోగదారులను సైతం గ్యాస్ ధరలు పెంచిందన్నారు. దీనివల్ల సమాజంలో అట్టడుగున ఉన్న



పేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీలపై చాలా ప్రభావం చూపుతుందని పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం వలన ప్రత్యక్షంగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, మర్రిపల్లి మల్లయ్య, పొన్నం రాజమల్లు, మారుపాక సత్తయ్య , భాషబోయిన నరసయ్య, బూరుగు బాసయ్య, కూరెళ్ళ పాపయ్య, కూరెళ్ల నరసయ్య, కూరెళ్ళ నాగయ్య, తుమ్మలగూడెం గీత, కూరెళ్ళ మారమ్మ, నార్కట్ పల్లి లక్షి ్మ, కూరెల సునీత, పొన్నం అండాలు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరి పోటీలను వెంటనే నిలిపివేయాలి

*తుంగతుర్తి. ఏప్రిల్ 12. ప్రభాతవార్త*



హైదరాబాదులో జరుగుతున్న 72వ ప్రపంచ సుందరి పోటీలను వెంటనే నిలిపివేయాల నీ ప్రగతిశీల మహిళా సంఘం (శివీజూ) తుంగతుర్తి డివిజన్ నాయకులు పేర్ల మల్లమ్మ, యేష మల్ల భాగ్యమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం సంగెం గ్రామంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హైదరాబాదులో నిర్వహిస్తున్న 72వ ప్రపంచ సుందరి పోటీలను వెంటనే నిలిపివేయాలని మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు మహిళా లోకానికి అవమానకరమని అన్నారు. లక్షలాది ప్రజల ముందు కొంతమంది మహిళలను అర్ధ నగ్నంగా ప్రదర్శన చేయించి, శారీరక కొలతలు వేసి ప్రపంచ సుందరిగా ప్రకటించడం అంటే మాతృమూర్తులను అవమానించడమేనని వారు అన్నారు. ఈ పోటీలను నిర్వహించడం వలన, పర్యాటక శాఖ అభివృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. మహిళల శారీరక అంగాలు ప్రదర్శించడం, మద్యం అమ్మడం తప్ప ప్రభుత్వానికి వేరే ఆదాయ మార్గాలు లేవా? అని వారు ప్రశ్నించారు. విద్య వైద్య సాంకేతిక రంగాలలోని టెక్నాలజీని మహిళలకు అందించడం ద్వారా సాధికారత సాధించవచ్చునని వారు ప్రభుత్వానికి సూచించినారు. అంతేకాకుండా ఆర్థిక,రాజకీయ, ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం మహిళలకు అందించడం ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చునని సూచించినారు. ఈ కార్యక్రమంలో వ ఃహిళా సంఘ ాల ఁనాయకురాలు మల్యాల లక్షి ్మ, జటంగి సైదమ్మ,గున్న గోపమ్మ, వీరబోయిన గంగమ్మ, ఉప్పుల లక్ష ్మమ్మ, ఉప్పుల రాములమ్మ, యేష మల్ల ధనమ్మ, జటంగి మల్లమ్మ, జటంగి సైదమ్మ, నాగమ్మ, జటింగ వీరమ్మ, జటంగి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఒక బోర్డు చట్టాన్ని రద్దు చేయాల్సిందే

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

*భువనగిరి ,ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

:భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సిపిఐ జిల్లా కార్యదర్శిగోదా శ్రీరాములు లు డిమాండ్ చేశారు.శనివారం బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతనవక్ఫ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ,దేశంలోని ఏ మత ప్రజలైనా తమ ధార్మిక వ్యవహారాల కోసం తాము సొంతంగా నిర్వహించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఇచ్చిందని ,బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్తులు కల్పించుకోవడం భారత రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధమని ,దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు ఈ చర్చ గోస్ట్ లో పాల్గొన్న పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, ప్రముఖ న్యాయవాది ఎం.ఏ. రహీం లు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాల నుంచి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం ముస్లింలను బూచిగా చూపి తమ పబ్బం గడుపుకుంటున్నారని, దేశంలో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తమైందని ,నిత్యవసర సరుకులధరలుఆకాశాలుంటాయని, నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, బట్టు రామచంద్రయ్య, ఏశాల అశో క్,మాటూరిబాలరాజు,మైనారిటీ నాయకులు అజీమ్, ఇక్బాల్ చౌదరి, షేక్ మీరా, లాయిక్ అహ్మద్,మజహర్ ప్రముఖ సామజిక నాయకులు కర్తాల శ్రీనివాస్, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ,కోమటిరెడ్డి రెడ్డి చంద్రారెడ్డి,బి.జయరాములు,మాయ కృష్ణ దయ్యాల నర్సింహా, ఏంఏ. ఇక్బాల్,పల్లెర్ల అంజయ్య, ఎస్ కే లతీఫ్ తదితరులు పాల్గొన్నారు..



# ఎటు విన్నా హనుమాన్ నామస్మరణే




## ఎటు చూసినకాషాయమే.కన్నుల పండగగా సాగిన శోభాయాత్ర

*భువనగిరి, ఏప్రిల్ 12 ప్రభాత వార్త :*

భక్తపారవశ్యంలో యాదాద్రి జిల్లాలో భక్తులు మునిగి తేలారు .హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం భక్తులు ఘనంగా శోభాయాత్ర లను నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణ కేంద్రంతోపాటు మోత్కూరు, బీబీనగర్, గుండాల ,అడ్డగూడూరు ,వలిగొండ, రామన్నపేట ,యాదగిరిగుట్ట, ఆలేరు, రాజాపేట ,తుర్కపల్లి ,చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల్లో హనుమాన్ జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారిపై భారీర్యాలీగా భక్తులు తరలి వెళ్లారు. రోడ్లన్నీ కాషాయమయంఅయ్యాయి. జై హనుమాన్ నామస్మరణతో జిల్లా కేంద్రంతో పాటు మారుమూల ప్రాం తాలన్నీ మా ర్మోమాగ జయంతిఎ ేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా భక్తులు జరుపుకున్నారువీర హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబ య్యాయి. భక్తులు శనివారం తెల్లవార ుజాము నుంచే ఆలయాలకు చేరుకుని ఆంజనేయ స్వామినిదర్శించుకుని ప్ర త్యే క





పూజలు చేశారు. జై బోలో హనుమాన్కి, జైశ్రీ రాంకి అంటూ భక్తులఆధ్యాత్మిక నినాదాలు, యువత ఉత్సాహంతో శనివారంనిర్వహించిన హనుమాన్ జయంతికి పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన శోభాయాత్రలో ఎక్కడా ఎలాంటిఅవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలుచేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగాపికెటింగ్ ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాం తాలనుగురి ంచిన అధికారులు ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తుజాగ్రత్తలు తీసుకున్నారు. పార్టీల తారతమైన లేకుండా నేతలందరూ శోభ యాత్రలో పాల్గొని హనుమాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

# నిరుపేదల అకలి తీర్చిది సన్న బియ్య పథకం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

నిరుపేదల అకలి తీర్చేందుకు ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యం పథకం దేశానికి అదర్శమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారంమిర్యాలగూడ మండలం దొండవారిగూడెం, లక్ష్మిపురం గ్రామాల్లో సన్నబియ్యం లబ్దిదారులతో కలిసి సహంపక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు కడుపు నిండాపట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యంపథకం పేదలకు వరంలాంటిందని, ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనుఅమలు చేస్తుందని, సన్న బియ్యం పంపిణీ పథకంతో పేదల్లో అనందం వెల్లివిరిసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు లింగంపల్లి వెంకన్న, తలకొల వెంకట్‌రెడ్డి, దొండ వీరయ్య,బిక్షం, సైదులు, లింగంపల్లి వెంకటయ్య, లింగంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం ముల్కలకాలువ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అదేశాలనుసారం గ్రామశాఖ అధ్యక్షులు కొండా జోష్‌గౌడ్, కుర్రా వెంకన్నయాదవ్‌ల అధ్వర్యంలో వెంకన్న-ఉపేంద్ర, గోవింద్రమ్మఇంట్లో వండిన సహంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకాకునూరి బసవయ్యగౌడ్, బొడ్డు వెంకన్న, చంద్రకళ, రామాచారి, భూషచారి,రఘునాధచారి, బొజ్జ పున్నయ్య,ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో కాంగ్రెస్ పార్టీ



ప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం ధైద మురళీమోహన్-యశోద ఇంటిలో సహపంక్తిభోజనం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అదేశానుసారం గ్రామ కాంగ్రెస్ కమిటిఅధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊట్ల వెంకటేశ్వర్‌రావు, ధైద నాగయ్య, ఎం.రామయ్య, కె.సోమయ్య,ఎస్.శ్రీను, ధైద మల్లయ్య, కె.వెంకటయ్య, కె.శ్రీకాంత్, పి.లింగయ్య, ఎన్.శ్రీను, ఎన్.రాములు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి, కాల్వపల్లితండా గ్రామాల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్),ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ల అదేశాల మేరకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పులసైదులు అధ్వర్యంలో సన్న బియ్యం వండించి గ్రామ ప్రజలతో కలిసి సహంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జంగిలి లింగయ్యయాదవ్, సిరిశాల సాలయ్య, రామకృష్ణ, లింయ్యయాదవ్, బడేటి నాగరాజుయాదవ్, చింటూ, బత్తుల అంజయ్య, దీరావత్ లింగానాయక్, కృష్ణ, మల్సూర్, వెంకటయ్య, శివ, దస్తగిరి, ఎల్లయ్య, సైదులు, గోపాల్‌తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*



పద్మ శ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతి పట్ల ఆయన చిత్రపటానికి పర్యావరణ ప్రేమికులు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవితంలో కోటికి పైగా మొక్కలు నాటి పచ్చదనానికి నిలువెత్తు రూపం అయినా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణం బాధాకరం అని భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం, పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలను నాటిన వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు అన్నారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో పర్యావరణ ప్రకృతి ప్రేమికులు నల్ల చంద్ర స్వామి మాదిగ, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్,కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి, పైళ్ల పద్మా రెడ్డి, శ్రీధర్, కసరాబోయిన సత్తయ్య,బత్తిని నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అనంతగిరిలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా శనివారం సందర్శించారు. ధాన్యం సేకరణ నను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులతో అధనపు కలెక్టర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరాతీసారు. కాంటా వేసేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం యొక్క తేమశాతాన్ని పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేసి, వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యత ప్రమాణాలు లోబడి ధాన్యం తీసుకుని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటవెంటనే బిల్లులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లులో ఎప్పటికప్పుడు ట్రక్ షీట్స్ తెప్పించుకొని టాబ్లలో ఎంట్రి చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలుతో కూడిన రసీదు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అనంతరం కోదాడ డివిజన్లోని అనంతగిరిలో గల జయలక్ష్మి రైస్ మిల్లును ఆకస్మికంగా పరిశీలించారు. ధాన్యం లారీలు వచ్చిన వెంటనే అన్లోడ్ చేయాలని హమాలీలను ఎక్కువగా పెట్టుకోవాలని సూచించారు. దొడ్డిబియ్యం, సన్న బియ్యం మిల్లులో సపరేట్గా పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ రాజేశ్వరరావు, కోదాడ రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రెసిడెంట్ మధు, పిఏసిఎస్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

అ నంతగిరి ఏప్రిల్ ప్రభాత వార్త:

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేన్ద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కేంద్రం ఆటలు సాగనివ్వ బోమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు. శనివారం నాడు అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం రైతాంగ మరియు వ్యవసాయ కూలీల జీవితాలను ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకున్నదని అర్థమవుతుందని, అందుకే వ్యతిరేకంగా వ్యవసాయానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు ప్రతి బడ్జెట్లోనూ నిధుల కోత విధించి మెల్లిమెల్లిగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కుట్ర




చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు తప్పనిసరిగా 307 రూపాయలు చెల్లించాలని కేంద్రం చట్టంచేసిందని, గ్రామీణప్రాంతాల్లో 200 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ప్రతి ఉపాధి పూజకి 350 రూపాయలు తప్పనిసరిగా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కొలతలతో సంబంధం లేకుండా 700 రూపాయల వేతనం ఇవ్వాలన్న తమ డిమాండ్ ను పరిశీలించాలని ఆయన కోరారు. ఉపాధి ప్రదేశంలో ప్రభుత్వ ఇవ్వాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ప్రజలకు అందడం లేదని మంచినీళ్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు పనిముట్లు మెడికల్ కిట్ టెంట్లు ఇలాంటి




సౌకర్యాలు సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఉద్యమించాలని ఆయన కోరారు. మహాసభకు రెమిడాల రాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి బత్తినేని హనుమంతరావు, మండవ వెంకటేశ్వర్లు మేకల శ్రీనివాసరావు చ్నిత్రియాల రవి నీలం నాగభద్రం బత్తిని గౌడ్ వీరబాబు, లాల్ సాబ్ నూకల శ్రీనివాస్ పాల్గొన్నారు

# మోడీ పై ఉన్న అభిమానాన్ని ఓటు రూపంలో మార్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలి

### పార్టీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బూత్ అధ్యక్షులే కీలకం

రాజపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

బిజెపి పట్ల,మోడీపై ఉన్న అభిమానాన్ని ప్రతి ఓటరు ఓటు వేసేలా బూతు స్థాయి అధ్యక్షులు నాయకులు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వ పథకాలు, పార్టీ ఉద్దేశాలను వివరించాలని బిజెపి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ అభయ్ పాటిల్ అన్నారు. రాజపేటలో రెండు రోజులు శుక్ర, శనివారాలు అభయ్ పాటిల్ పర్యటన సాగగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అతిథి గృహంలో నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాత్రి రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీ సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిద్ర చేసి శనివారం ఉదయం రాజపేట లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు మూడు గంటల పాటు ప్రధాన రోడ్లను శుభ్రం చేశారు చెత్తను తొలగించారు. అభయ్ పార్టీల్ వెంట రాజపేట పట్టణ బిజెపి నాయకులు



కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ పరిస్థితి పట్ల కార్యకర్తలు నాయకుల నిర్వహణ పట్ల అభయ్ పాటిల్ సంతోషం వ్యక్తం చేసి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ నాయకత్వం వహిస్తున్న జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. బిజెపి పార్టీ రాజపేటలో ఆదర్శంగా ఉందన్నారు. రాజాపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారు. గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్లు ఊడ్చి స్వచ్ఛ భారత్ నిర్వహించారు. బిజెపి అల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబయ్ పాటిల్ అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుభ్రంగా కడిగి పూలమాల వేసి వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, రాజాపేట మండల అధ్యక్షులు మేకల రమేష్, భూత్ అధ్యక్షులుసోమసాని చంద్రం, బిర్రు సురేష్, చిగుళ్ల బీరప్ప, సంగెం మధు, సీనియర్ కార్యకర్తలు ఎసిరేడ్డి రాజశేఖర్ రెడ్డి, సోమసాని అశోక్, కాసోజు సంపత్, గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాస్, ఎక్కలదేవి శ్రీనివాస్, బూర్గు శేఖర్ రెడ్డి ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, ఐరెని శ్రీధర్, జెన్నసిద్ధులు, ప్రధాన కార్యదర్శి కోయ మధు, కోయ ఉపేందర్, చింతం వేణు, దిడ్డి సత్యనారాయణ, గొట్టిపాముల సాయి, ఎక్కలదేవి శ్రీహరి, పొన్న సంతోష్, దిడ్డి నర్సింహులు, మహ్మద్ ఖాజా, నాగపురి ప్రవీణ్, కోయ హరినాథ్, పాల్గొన్నారు. అభయ్ పాటిల్ పర్యటనతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహము ఆనందం నెలకొంది.

## సిఎం సహాయనిధి చెక్కు లబ్దిదారునికి అందజేత



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త

సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.45 వేల చెక్కును పట్టణంలోని 14వ వార్డులో లబ్దిదారుడు సురభి నాగరాజుకి కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంఛార్జ్ కోలపూడియోహాన్ శనివారం వార్డులో స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. వార్డులో నిరుపేదల వైద్యానికి, కుటుంబ అవసరాలకు సిఎం సహాయనిధి నిధులు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలో ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అందించేందుకు పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు పెద్దారపు రామకృష్ణ,దుగ్గి సైదులు,నెమ్మోజు లక్ష్మాచారి,మామిడి అశోక్,కోలపూడి ప్రవీణ్,కాంతయ్య,బండి నాగేశ్వరరావు,తుపాకుల శ్రీను,ఇందిరాల నాగమణి,ఇందిరాల రమేష్, వల్లపుదాసు నర్సింహ, ముఖ్వా బాబు,గొర్రె నర్సింహ, వి క్రం,కుడితొట్టి

## సురేష్ హంతకులను కఠినంగా శిక్షించాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త

నల్గొండ జిల్లాకేంద్రంలోని మణికంఠ ఫొటో ల్యాబ్ సెంటర్ నిర్వాహకుడు సురేష్‌ను కొంతమంది దుండగులు పట్టపగలే దారుణంగా హతమార్చటం అమానుషమని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఫొటోగ్రాఫర్స్ వీడియో అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మణ్. రాష్ట్ర సభ్యులు రాంశెట్టి కృష్ణలు కోరారు. శనివారం ప్రజాభవన్ ఎదుట సంఘ నాయకులు నిరసన తెలియజేసే మాట్లాడుతూ అమానుషంగా దాడి చేసి పట్టపగలే సురేష్‌ను చంపిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ శాఖను కోరారు.సురేష్ మృతి పట్ల ఈ సందర్భంగా సంతాపం తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు బొమ్మిశెట్టి లక్ష్మణ్,భాస్కర్,చారి, శ్రీకాంత్,జక్కుల మురళి,జడ సాయి,నాగేం ద్రబాబు, నర్సింహారావు, వెంకన్న, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

మునగాల ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేపాల సబ్ స్టేషన్ లో నరసింహుల గూడెం ఫీడర్ మీద విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏ ఈ వికాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రేపాల సబ్స్టేషన్ పరిధిలో ఉన్న నరసింహులు గూడెం గ్రామానికి, వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 318వ అన్నదాన కార్యక్రమం

కోదాడ టౌన్ 12ప్రభాతవర్త

స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కోదాడ పట్టణంలో 318వ అన్నదాన కార్యక్రమం నిర్వహిచినారు. వంగవీటి నరసింహారావు గ్యాపకార్ధం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా సభ్యులు ఓరిగంటి కిట్టు, చెన్నకేశవరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కేదారి సాయం



రాజాపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాజుపేట గ్రామంలో మరణించినా దొంతి పెద్ద వెంకులు కుటుంభానికి స్వాతీ చికెన్ సెంటర్ కేదారి గౌడ్ శనివారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎనబోయిన నర్సింలు, దొంతి రమేష్ , బాబు, నెమిలే రమేష్, గౌటే సాయి, ఉప్పరి గణేష్, గొల్లైన స్వామి, ఎనబోయిన వెంకటేష్, పిండికూర మహేశ్, గౌటే సాయి, పిండికూర చింటు, దిడ్డి అవినాష్, గౌటే భాస్కర్, గొల్లైన ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీ



ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఆలేరు పట్టణంలోని బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, ఆలేరు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ ,మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్, పత్తి వెంకటేష్, పాసికంటి శ్రీనివాస్, బేతి రాములు, దయ్యాల సంపత్, మోర్తల రమణారెడ్డి, కటకం బాలరాజు, భూసాని ప్రశాంత్, అరిగ చంద్రశేఖర్, ఆలేటి బాలకిషన్, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు

## నాసా పోటీల్లో శ్రీచైతన్య టెక్నోకు ద్వితీయ స్థానం



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త

అమెరికాకు చెందిన నాసా ఆధ్వర్యంలో 2025సంవత్సరం ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట ఆన్‌లైన్ జాతీయ పోటీలలో పట్టణంలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌కు చెందిన 5గురు విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సిరి మహేశ్వరి, మోక్షిత, యశ్వంత్, మనోజ్ సాయి, నిఖి లేష్‌గౌడ్ విద్యార్థుల బృందాన్ని శనివారం పాఠశాలలో డిజిఎం సుధాకర్, ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణ, డీన్ ప్రేమ్‌సాగర్ ప్రత్యేకంగా అభినందించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రియాంక,సాయికృష్ణ,వేమన అభినందించిన వారిలో ఉన్నారు.